


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 8 జనవరి 2026 | 15 పేజీలు


జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి

# అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి / జమ్మికుంట**

హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో లేకపోయినా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో రూ.6.5 కోట్లతో నిర్మించనున్న సింథటిక్ స్టేడియం స్థలాన్ని స్థానిక ఆర్డీవో, తహసీల్దార్‌లతో కలిసి (మిగతా 2లో)



ఎస్సారెస్పీ భూముల కబ్జాలపై

# ఉపేక్షించేది లేదు

- స్పందించిన అధికారులు

**సూర్య ఎఫెక్ట్**

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురితమైన "కబ్జాదారుల కోరల్లో ఎస్సారెస్పీ భూములు" అనే కథనంపై ఎల్ఎండీ కాలనీ డివిజన్ నెంబర్-5 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సదయ్య స్పందించారు. ఎల్ఎండీ కాలనీ పరిధి లోని ఎస్సారెస్పీ భూముల్లో కొన్ని చోట్ల కబ్జాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములపై (మిగతా 2లో)




### కేటీఆర్..సిరిసిల్ల మానేరు ఒడ్డుకు నిన్నే ఉరితీయాలి

● కేటీఆర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**సూర్య కరీంనగర్**

(వివరాలు లోపలి పేజీల్లో)

### బోయినపల్లి శివారులో కత్తిపోట్లు కలకలం..

**సూర్య బోయినపల్లి..**

(వివరాలు లోపలి పేజీల్లో)

### కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం కోటి 79 లక్షలు..

**సూర్య మల్యాల**

(వివరాలు లోపలి పేజీల్లో)

ఇసుక అక్రమ రవాణా చేస్తే

# కఠిన చర్యలు

- నిబంధనల ప్రకారం ఇసుక కేటాయించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- కొత్తపల్లి ఇసుక క్వారీ తనిఖీ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇసుక క్వారీ నిర్వహించాలని, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి పరిధిలోని ఎల్ఎండి రిజర్వాయర్ జలాల నుండి పూడికతీత, పూడిక నుండి ఇసుక వేరు చేసే విధానాన్ని, ఇసుక క్వారీ నిర్వహణను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో (మిగతా 2లో)

## మారణాయుధాలు కలిగి ఉన్న నలుగురు అరెస్ట్

- 9 ఎంఎంపిస్టల్ స్వాధీనం - నిందితులకు గతంలో జనశక్తి పార్టీతో సంబంధాలు

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

2లో





## భూకబ్జాపై చర్యలు షురూ....



- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
- మోఖాపైకి వచ్చిన రెవెన్యూ అధికారులు
- గ్రామస్తుల నుంచి ఆధారాల సేకరణ

**సూర్య, తిమ్మాపూర్**

2లో

## జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి

# అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

*(మొదటి పేజి తరువాయి)*

పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. స్టేడియం నిర్మాణానికి అవసరమైతే మరిన్ని నిధులు కూడా తెచ్చి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. అతి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. కాలేజీకి చెందిన కొంత స్థలం కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు అందాయని, ప్రభుత్వ భూముల కబ్జాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. జమ్మికుంటలో కబ్జాలపై కఠిన చర్యలు తప్పవని, కాలేజీ భూములను పూర్తిగా కాపాడతామని తెలిపారు. కరీంనగర్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను అమృత్ పథకంలో చేర్చి ఎయిర్‌పోర్టు తరహాలో ఆధునీకరిస్తామని, నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి బోటింగ్, పార్క్ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అద్దె ఇళ్లలో నివసించే కుటుంబాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక భవన సముదాయాన్ని ఎంపీ నిధులతో నిర్మించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు లేవని, కేంద్ర నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే బీజేపీకి మున్సిపాలిటీలను అప్పగించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు ఆకుల రాజేందర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మారణాయుధాలు కలిగి ఉన్న నలుగురు అరెస్ట్.

**- 9 ఎంఎంపిస్టల్ స్వాధీనం - నిందితులకు గతంలో జనశక్తి పార్టీతో సంబంధాలు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మారణాయుధాలు కలిగి,జనశక్తి పేరుతో ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడాలని చూస్తున్న నలుగురు వ్యక్తులను రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఒక 9 ఎంఎం పిస్టల్, 5 రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ?తంగళ్లపల్లి గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. తనిఖీ చేయగా వారి వద్ద మారణాయుధం బయటపడిందని,నిందితులను విచారించగా, జనశక్తి కార్యకలాపాల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బు వసూలు చేయడం, భూ వివాదాల్లో జోక్యం చేసుకోవడం వంటి చట్టవిరుద్ధ పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తేలిందని ఎస్పీ వెల్లడించారు.

**- అరెస్టయిన నిందితుల వివరాలు**

రాజన్న రాజన్న సిరిసిల్ల జిల్లా రామన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ జనశక్తి నక్సలైట్లు తోకల శ్రీకాంత్ (34) , జగిత్యాల జిల్లాకు చెందిన ?వంజరి సురేందర్ (57), సిరిసిల్ల జిల్లా పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన ?పయ్యావుల గోవర్ధన్ (31), సారం పల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్



?దాసరి తిరుపతి (43)లు పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారని ఎస్పీ వివరించారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

?జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని ఎస్పీ మహేష్ గితే హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై, ఆయుధాలు కలిగి ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కలెక్టర్‌ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, నగర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై స్వల్పంగా చర్చించారు. కలెక్టర్‌కు నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి.

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో ఐదు కోట్ల రూపాయల నిధులతో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను బుధవారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు ముందుగా భవన నిర్మాణ ప్లాన్ లను పరిశీలించారు.గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ పూర్తి కాగా, గోడల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.అన్ని గదులు పరిశీలించి ఎప్పటిలోగా పూర్తి అవుతాయో ఆరా తీశారు. పనుల పురోగతిని నిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.భవన పనుల కోసం కార్మికుల సంఖ్యను పెంచి మార్చి 08వ తేదీలోగా పూర్తి చేయాలని ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డిని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య,డీఆర్డీఓ గీత,ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి,తహసీల్దార్ మహేష్ కుమార్,ఏఈ సతీష్ ఉన్నారు.

## _నాల్ కు వెంటనే మరమ్మత్తులు చేపట్టండి.

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

**సూర్య సారంగాపూర్**




సారంగాపూర్ మండలంలోని రేచపల్లి నుండి సారంగాపూర్ వెళ్లే డి ఫిఫ్టీ త్రి_నాల్ కు ఏర్పడిన గండికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారులను కోరారు. బుధవారం సారంగపూర్ మండలం ని రంగపేట గ్రామ శివారులో గల_నాల్ ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. రేచపల్లి నుండి సారంగాపూర్ వెళ్లే 1=_నాల్ కు గండి పడడం ద్వారా ఆయకట్టు కింద సాగు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వివరించారు. ఇప్పటికే యాసంగి పంట పొలాలు ప్రారంభమైన నందున ఇరిగేషన్ అధికారులు వీలైనంత తొందరగా గండికి మరమ్మత్తులు చేపట్టి రైతుల వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. స్పందించిన డి ఈ చక్రు నాయక్ వీలైనంత తొందరగా_నాల్ కు మరమ్మత్తులు చేపడతామని అన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు జెసిబి సహాయంతో_నాల్ కు ఏర్పడిన గండిని పూడ్చి మరమ్మత్తులు చేపట్టినట్లు సారంగాపూర్ సర్పంచ్ చేకుట అరుణ శేఖర్ యాదవ్ లు వివరించారు. ఈ సందర్భంగా_నాల్ మరమ్మత్తులు చేపట్టిన సారంగాపూర్ సర్పంచ్ చేకూట అరుణ శేఖర్ యాదవ్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్ర రెడ్డి, ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామడుగు రవి, మాజీ సర్పంచ్ ఆకుల రెడ్డి, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశాడి హరీష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్, నాయకులు గడ్డం మహిపాల్ రెడ్డి, చేకుట మోహన్ యాదవ్, ప్రసాద్ గౌడ్, ఆశాడి రాజన్న, కోక్కు గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ భూముల కబ్జాలపై ఉపేక్ష లేదు

*(మొదటి పేజి తరువాయి)*

అక్రమ కబ్జాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కబ్జాలో ఉన్న భూములను గుర్తించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే భూములను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఎస్సారెస్పీ భూములు ప్రజల ఆస్తి అని, వాటి రక్షణకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ విషయంలో సూర్య దినపత్రికలో వచ్చిన కథనం దృష్ట్యా వాస్తవ పరిస్థితుల ఆధారంగా చర్యలు కొనసాగుతాయని ఈఈ సదయ్య వెల్లడించారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

*(మొదటి పేజి తరువాయి)*

కలిసి పరిశీలించారు.దిగువ మానేరు జలాశయంలో 0.3 టీఎంసీల సామర్థ్యంలో పేరుకుపోయిన పూడికను తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈమోట్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ పూడకతీత పనులను చేపట్టింది. పూడిక నుండి వచ్చిన ఇసుకను వేరు చేస్తూ టీజీఎండిసి పర్యవేక్షణలో వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్న విధానాన్ని కలెక్టర్, సిపి పరిశీలించారు. క్వారీ నుండి ఇసుక లోడింగ్, వేయింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. రికార్డులు, వే బిల్లులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దిష్ట పరిమితికి మించి ఇసుక తరలించినా, కేటాయించిన వాహనాలు కాకుండా ఇతర వాహనాలు క్వారీలోకి వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనం వివరాలు, లోడింగ్ పరిమితి, వేబిల్లులు వంటివి రికార్డు చేయాలని తెలిపారు. నిర్దిష్ట వేళల తర్వాత ఇసుక లోడింగ్ చేయరాదని అన్నారు.సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ లోడింగ్ వేయింగ్ సమయంలో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలని అన్నారు. సీసీ_మెరాలు పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఇసుక కేటాయింపు ఉండాలని, తనిఖీల్లో అక్రమాలు బయటపడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిఈఈ శ్రీనివాస్, ఏఈఈ సంజన, ఏఈ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాపై చర్యలు షురూ....

**సూర్య, తిమ్మాపూర్**

మండలంలోని మన్నెంపల్లిలో ప్రభుత్వ భూమి ఆక్రమణ పై రెవెన్యూ అధికారులు బుధవారం విచారణ జరిపారు. గ్రామ సర్పంచ్ పొన్నం సునీతాఉఅనిల్‌గౌడ్ మూడు రోజుల క్రితం తహసీల్దార్‌ను కలిసి గ్రామంలో ఎకరం భూమి కబ్జాపై ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 6లో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. స్పందించిన కలెక్టర్ విచారణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి మోఖాపై విచారణ చేశారు. వెంటనే భూమి కొలిచి హద్దులు ఏర్పాటు చేయాలని సర్వేయర్, ఆర్ ఐ ని ఆదేశించారు... విచారణ పూర్తి అయ్యే వరకు భూమి ని ఆనుకుని ఉన్న వారు ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దని హెచ్చరించారు. గ్రామస్తుల నుంచి ఆధారాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నరు.

## నేడు పివి హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ కేంద్రంగా పివి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో ఈనెల 8వ తేది గురువారం హుజురాబాద్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పివి హుజురాబాద్ జిల్లా సాధన సమితి జేఏసి తెలిపింది. గురువారం ఉదయం 6.30కు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి మోటార్ సైకిల్ ర్యాలీ పట్టణం వీధుల గుండా జరుగుతుందని, ఈ ర్యాలీలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల




# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఆపరేషన్ స్మైల్ పోస్టర్ల ఆవిష్కరణ
### - లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సంక్షమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ - 2026 సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో బుధవారం నిర్వహిం చగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ - 20 26 కార్యక్రమాన్ని నిర్వహించనున్న సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జనవరి, జూలై నెలల్లో లిఆపరేషన్ స్మైల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, పోలీస్ శాఖ అధికారులు సంయు



క్తంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లా లోని సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో 18 ఏండ్ల లోపు పిల్లలు భిక్షటన, వివిధ పనుల్లో ఉండకూ డదని స్పష్టం చేశారు. ఎవరైనా కనిపిస్తే వెంటనే సమీప విద్యాలయాల్లో చేర్పించాలని సూచించా రు. ప్రభుత్వ వసతి గృహాల్లో అడ్మిషన్ ఇప్పిం చాలని పేర్కొన్నారు. ఎక్కడా బాల కార్మికులు కనిపించకూడదని తెలిపారు. బడీడు పిల్లలు కచ్చితంగా బడిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**- ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు**

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై దివ్యాంగులతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. పలువురు దివ్యాంగులను ఇంచార్జి కలెక్టర్ సన్మానించారు. లూయిస్ బ్రెయిలీ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఆర్డీఓ గీత, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ అంజయ్య, జిల్లా సంక్షమ శాఖ అధికారి లక్ష్మరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు బిసిఎం ట్రస్ట్ వరం లాంటిది

### - బిబిరామన్నపేట సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి

**సూర్య బోయినపల్లి**

గ్రామీణ పేద ప్రజలకు కోదురుపాక బిసిఎం ట్రస్ట్ వరం లాంటిదని రామన్నపేట సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి చెప్పారు. బుధ వారం బోయినపల్లి మండలం కొదురుపాక బీసీ ఎం ట్రస్ట్ కంటి దవఖాన వారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి శిబిరంలో 150 మందికి ఉచిత పరీక్షలు చేసి, మరో కొందరికి కంటి ఆపరేషన్ ఎందుకు ఎంపి క చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమా వేశంలో సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి



మాట్లాడుతూ కొదురుపాక బిసిఎం కంటి ఆస్పత్రి నిర్వాహకులు ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వైరాగ్యం రాజలింగంబిబిరీటా బహుదుర్ షా దంపతులు ఈ మారుమూల ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో కార్పొరేటుకు మించి కంటి దావకాన ఏర్పాటు చేయడం అభినంద నీయమని చెప్పారు. ఇప్పటివరకు ఈ మూడేళ్ల కాలంలో 56 గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పైగా కంటి పరీక్షలు చేశారని చెప్పారు. అంతే కాకుం డా 2150 మందికి సెకండ్ టి ఆపరేషన్ చేశా రని చెప్పారు. గ్రామీణ పేద ప్రజలకు ఈ కంటి దవాఖాన చాలా ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వవైద్య నిపుణురాలు డాక్టర్ వైరాగ్యం రిట బహదూర్ షా, డ్యూటీ డాక్టర్ రాజేంద్రనాథ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు చింతలపల్లి వెంకటరెడ్డి, రాములు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎకరానికి ఓకే బస్తా యూరియా...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో యాసంగి వరి సాగు పూర్తయింది దీనితో రైతులు యూరియా కోసం రైతు వేదిక ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం గోదాం వద్ద చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వీర్నపల్లి మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం వీర్నపల్లి రైతు వేదికలకు వెళ్లి అక్కడ పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు నెంబర్తో ఓటిపి లేదా వేలిముద్రతో రైతులకు చిట్టీలు రాసి ఇస్తున్నారు దీన్ని తీసుకొని వెళ్లి ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం గోదాం వద్దకు వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఇది ఇలా ఉంటే ఎక



రానికి ఒక సంచి చొప్పున వ్యవసాయ అధికారి జయ రైతు వేదికలో చిట్టీలు రాసి అందజేస్తు న్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతు వేదిక వద్ద రైతులు అధి కంగా రావడంతో క్యూ పద్ధతి పాటించడం లేదు దీనితో రైతులు గొడవలు పడుతున్నారు. రైతు వేదిక వద్ద కానిస్టేబుల్ ఏర్పాటు చేసికి క్యూ పద్ధతిలో వచ్చేలా విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇది ఇలా ఉంటే రైతులు మాట్లా డుతూ...గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పంటకు సరిపడా ఎప్పుడు కావా లంటే అప్పుడు రైతులకు యూరియా అందించా రు కానీ ఈ ప్రభుత్వం అధికారులకు వచ్చాక సరైన యూరియా దొరకడం లేదు ఎకరానికి ఒక సంచి ఏం సరిపోతుంది అని అన్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి మండ లానికి రైతన్నలకు సరిపడే యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సర్పంచ్‌ను సన్మానించిన తుడి లచ్చన్న

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి సర్పంచ్‌గా ఇటీవల గెలిచిన నల్ల మోహన్‌ను తుడి లచ్చన్న గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా లచ్చన్న తెలిపారు.



## త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలకు తీసుకువెళ్ళండి

**- ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్**

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్దుల ఆశ్రమంలోని వృద్ధు లను వేములవాడలో నిర్వహించనున్న త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలకు తీసుకువెళ్లాలని జిల్లా సంక్షమ అధికారి లక్ష్మరాజంకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్దుల ఆశ్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ సందర్శించారు. ముందుగా ఆవరణ, వసతి గదులు, వంట గది, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రతి రోజూ టిఫిన్, భోజనం, ఆరోగ్య అంశాలపై వృద్ధులను అడిగి తెలుసుకు న్నారు. మొత్తం ఎందరు వృద్దులు ఆశ్రయం పొందుతున్నారో ఆరా తీసారు. 37 మంది ఉన్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి జిల్లా సంక్షమ అధికారి తీసు కువెళ్లారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.



వృద్దుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వైద్య శాఖ వద్ద ఉన్న పాలి యేటీవ్ కేర్ వాహన సేవ లు వృద్దుల కోసం వినియో గించాలని సూచించారు. వృద్ధు లను విహార యాత్రలకు తీసు కువెళ్లాలని పేర్కొన్నారు.

## బీజేపీలో చేరిన రంగంపేట సర్పంచ్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం రంగం పేట సర్పంచ్ పంబల భాగ్య లక్ష్మి బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు కేంద్రమంత్రి బండి



సంజయ్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షుడు మాలోకృతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు మరమ్మత్తుల కోసం 14 లక్షల రూపాయల నిధుల విడుదల

**- మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

**సూర్య బోయినపల్లి**



మార్కెట్ కమిటీ అభివృద్ధికి,మరమ్మత్తుల కోసం పద్నా లుగు లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యా యని మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాద వ్ అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో బోయినపల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు మరమ్మతులు కోసం ప్రభుత్వం పద్నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.మార్కెట్ యార్డులో కూలి పోయిన ప్రహరీ గోడ నిర్మాణం, మార్కెట్ యార్డులో కార్యాలయ పనుల మరమ్మతు కోసం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.కాగా నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చైర్మన్ ఎల్లేష్ యాదవ్‌తో పాటు వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ గృహాలను సందర్శించిన ఎంపీడీవో లక్ష్మనారాయణ

**సూర్య తంగళ్ళపల్లి**

మండేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో లక్ష్మనారాయణ సంద ర్శించారు. మండేపల్లి గ్రామానికి 43 శాంక్ష



న్ కాగా 20వరకు స్లాబ్ నిర్మాణం పూర్తి చేశారని మిగతావి త్వరగా పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు సర్పంచ్ గాధగోని సాగర్ ఉపసర్పంచ్ యాస సందీప్, వార్డ్ సభ్యులు అమరగొండ ప్రభుదాస్, జడల ఆనంద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేన్నమనేని ప్రశాంత్ గ్రామ కార్య దర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

# భగవద్గీతే నిజమైన విద్యకు పునాది

## - పదో తరగతి విద్యార్థులకు దేవనాథ జీయర్ స్వామీజీ బోధ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భగవద్గీత నిజమైన విద్యకు పునాదిలాంటిదని, దీన్ని ప్రతి ఒక్కరు పటించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాత రామానూజ జీయర్ స్వామీజీ హిందూ సమాజానికి సూచించారు.జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థ ఆధ్వర్యంలో మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో సూర్య గ్లోబల్ స్కూల్, జ్యోతి హై స్కూల్, మానస హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఉద్దేశంతో పదవ తరగతి విద్యార్థులకోసం "ఎగ్జామ్ ఛాలెంజెస్ఉ మోటివేషనల్ సెషన్" అనే ప్రేరణాత్మక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ



పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా జీయర్ స్వామీజీ ప్రవచనం చేస్తూ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయ విలువలు తప్పనిసరిగా నేర్పాలని అన్నారు. విద్యకు ఎప్పటికీ ఫుల్ స్టాప్ ఉండదని, ప్రతి వ్యక్తి జీవితాంతం విద్యార్థిగానే ఉండాలని స్పష్టం చేశారు. నేటి విద్యా విధానం కేవలం డబ్బు సంపాదించి సెటిల్ అవ్వడానికే పరిమితం అయిపోతోందని, విద్య అసలు ఉద్దేశం అది కాదని హితవు పలికారు. ప్రస్తుత చదువు విద్యార్థిని వ్యక్తిత్వంతో కూడిన వ్యక్తిగా నిలబెట్టడం లేదని, అందులో విలువలు, సంస్కారం లోపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీయర్ స్వామీ జీ సందేశాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రేత్తించాయి. ప్రజ్ఞా వికాస్ కో ఆర్డినేటర్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడటం గర్వకారణమని పాఠశాల నిర్వాహకులు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, రజిత రావు, మౌనిక రావు, సుమన్ రావు అన్నారు.

## అయిల్ పామ్‌తోనే అభివృద్ధి

**సూర్య కొడిమ్యాల**



అయిల్ పామ్ ను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చుని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు మంచి ఆదాయం వస్తుందని,అంతే కాకుండా వంట నూనెల దిగుమతి తగ్గి తద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు.పండిన పంటను కొనుగోలు చేసేందుకు కూడా ప్రభుత్వం చట్టం చేసిందన్నారు.మండల రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని కోరారు.జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆయిల్ పామ్ సాగుపై ఉద్యానవన శాఖ,వ్యవసాయ శాఖ,సహకార శాఖలు సమన్వయంతో పని చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ పర్సన్ ఇన్చార్జ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం, మండల వ్యవసాయాధికారి జ్యోతి,కొడిమ్యాల ప్యాక్స్ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజ రాజేశ్వర నాగలయంలో టెండర్ల నిర్వహణ

**సూర్య,రాయికల్**



మండలం లోని కొత్తపేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర నాగలయం నందు బుధవారం టెండర్లు నిర్వహించినట్లు ఆలయ ఈ.ఓ ముద్దం విక్రమ్ గౌడ్, ఈఓ.ఎస్. సురేందర్ తెలిపారు. ఇట్టి టెండర్లలో కొబ్బరికాయలు,పూజా సామాగ్రి,లడ్డు,పులిహోర అమ్ముకొను హక్కునకు గాను తునికి రంజిత్ హెచ్చు పాట పాడి 1లక్ష 18వేల రూపాయలకు దక్కించుకున్నారని,కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను హక్కు నకు గాను మందుల శ్రీనివాస్ హెచ్చు పాట పాడి 12వేల రూపాయలకు దక్కించుకున్నట్లు, తలనీలాలు ప్రోగు చేసుకొని హక్కు నకు గాను సోయం విక్రమ్ 23 వేల రూపాయలకు,బెల్లం అమ్ముకొను హక్కునకు గాను జాతర ఐదు రోజులకు గాను మాత్రమే 5వేల 6వందలు రూపాయలకు తునికి రంజిత్ దక్కించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పూజారి రాజేశ్వర శర్మ, ఆలయ చైర్మన్ దానవేని రాము,దేవాదాయ శాఖ సిబ్బంది శివ కేశవ్,రాజేందర్,సర్పంచులు మీనుగు రాజగంగు-అంజయ్య,బోదాసు చంద్రశేఖర్,సంగెం కీర్తన రమేష్,ఉప సర్పంచులు తునికి రంజిత్,మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం,మాజీ ఉప సర్పంచ్ రాజశేఖర్,ముద్దం సురేష్, మల్లయ్య విడిసి సభ్యులు మందుల శ్రీనివాస్,మాద రమేష్,జిపిఓ దశకుమార్,నాయకులు గంగారెడ్డి, మాద తిరుపతి,పంచతి రాజశేఖర్, శ్రీకాంత్,లింగాల నర్సయ్య,బోదాసు రాజరెడ్డి, కృష్ణారెడ్డి,నరేష్,మాద రాజకుమార్,చొప్పరి నరేష్,చొప్పరి వెంకటేష్,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలనీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. అందరినీ సమన్వయశీ చేసుకోని ముందుకు వెళ్లాలని జగిత్యాల మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా మాజీ జడ్పీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ జగిత్యాల పట్టణ ముఖ్య నాయకులతో మున్సిపల్ ఎన్నికల గురించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే మునిసిపల్ ఎన్నికలకు సమయాత్తం కావాలని, కేసీఆర్‌కి, బి ఆర్ యస్ పార్టీకి ప్రజల్లో నమ్మకం ఉందని మన ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీస్కుళ్లాలని, పార్టీ పక్షన అండగా ఉంటామని తెలిపారు.



## రైతుల సౌకర్యార్థం గోదాం ఏర్పాటు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి**

**సూర్య-కథలాపూర్**

రైతుల సౌకర్యార్థం మార్కెట్ కమిటీ స్థలంలో గోదాంను ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసినట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుదవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశంను ఎర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు. మార్కెట్ కమిటీ కార్యాలయం చుట్టూ దట్టంగా విస్తరించిన తుమ్మ చెట్ల పొదలను,కార్యాలయంలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సభ్యులతో చర్చించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో సభ్యులు వాకిటి రాజ రెడ్డి, చీటి జగన్ రావ్, అల్లకొండ విజయ్, పంబాల శంకర్,రమేష్ నాయక్, మండలోజి నరేష్ చారి, కారపు గంగాధర్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పురాతన హైస్కూల్లో జరుగుతున్న స్కూల్ ఐ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 41 వేల 23 మంది చిన్నారులు గాను ఇప్పటివరకు 33 స్కూళ్లలో 6,662 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని ఇందులో 33 మందిని హయ్యర్ హాస్పిటల్ కు రిఫర్ చేశామని, దృష్టిలోపం కలిగిన 459 మందికి కంటి అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. పిల్లలందరూ పోషకాహారాన్ని ఆకుకూరలు, క్యారెట్, బొప్పాయి పండ్లను ఎక్కువగా తీసుకోవాలని, కన్నులను సంరక్షంచుకోవాలని, ఎక్కువగా సెల్ ఫోన్లు, టీవీలు చూడడం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్,ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ సురేందర్, డాక్టర్ విద్య, ఎన్ హెచ్ ఎం, డి పీ ఓ రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి, సూపర్వైజర్ మంకిడి శ్రీనివాస్ వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పిల్లల అక్షరాభ్యాసం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని నామా పూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం-1లో బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రజిత-రమణకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లలకు అక్షరాభ్యాసం ద్వారా విద్యకు బలమైన పునాది పడుతుందని, చదువు పట్ల ఆసక్తి పెరిగితే వారి భవిష్యత్ మరింత ఉజ్వలంగా మారుతుందని అన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యలో అంగన్వాడి కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుభద్ర,అంగన్వాడి టీచర్ దప్పు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**- ఐసిడిఎస్ సూపర్ వైజర్ హైమాది బేగం**

**సూర్య-కథలా పూర్**

గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆంగాన్ వాడి కేంద్రంలో ఇస్తున్న పోషకాహారం తీసుకోవాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ హైమాది బేగం అన్నారు. మండలంలోని పెగ్గర్ల అంగాన్ వాడి కేంద్రంలో నిర్వహించిన ఎ ఎల్ ఎం ఎస్ సి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగాన్ వాడి కేంద్రంలో ప్రభు త్వం అందిస్తున్న పోషకాహారం తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం పిల్లలకు నిర్వహించి, అంగాన్ వాడి హెల్పర్ పని చేసిన కుంటాల లక్ష్మ సర్పంచిగా ఎన్నిక కావడం సంతోషమని,ఆమె గ్రామ ప్రథమ పౌరురాలుగా గ్రామానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షంచి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగాన్ వాడి ఉపాధ్యాయు రాలు నన్నపు లక్ష్మ, జలజ, స్రవంతి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



### జాతరకు వచ్చే భక్తులకు

# ఎట్టి పరిస్థితుల్లో అసౌకర్యం కలగకూడదు

### - పుణ్యస్నానాల కోసం షవర్లు ఏర్పాటు చేయండి - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రాబోయే సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జాతర నిర్వాహకులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతో జాతర కమిటీ పూర్తిస్థాయిలో భక్తులకు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు బుధవారం సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల పై రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కమీషనర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడారు. గోదావరిఖని శివారులోని గోదావరి నది పుష్కర ఘాట్, గోయిల్ వాడ, అంతర్గాం గ్రామాల్లో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర కు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉందని ఇందుకు అనుగు ణంగా



ఏర్పాట్లు చేపట్టాలని చెప్పారు. గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద శాశ్వత ప్రాతిపాదికన చేస్తున్న ఏర్పాట్లు పూర్తి కావచ్చాయని, తొక్కిసలాటలు, తోపులాటల వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర జరిగే నాలుగు రోజులు అన్ని విభాగాల అధికారులు జాతర ప్రాంగణంలోనే ఉండి పనులు పర్యవేక్షించాలని చెప్పారు. భక్తుల క్షమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఎన్ పిడిసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పుణ్యస్నానాల కోసం గోదావరి నది వద్ద సరిపడా షవర్లు ఏర్పాట్లు చేయాలని, జాతర ప్రాంగణంలో 24 గంటలు వైద్య శిబిరం, వైద్యులు, అంబులెన్స్, ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, నడవ లేని వారి సౌకర్యార్థం ప్రధాన రహదారి నుండి జాతర ప్రాంగణం వరకు ఆటో ల ద్వారా ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని చెప్పారు. జాతరలో సేవలందించడానికి ముందుకు వచ్చే వారు ముందుగా పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించి మూడు పూటలా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుప్రియ, ఏసిపి ఎం.రమేష్, ఆర్ డిఓ గంగయ్య, నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎస్ఇ గురువీర, ఈఈ రామన్, ఎన్ పిడిసిఎల్ డిఈ ప్రభాకర్, ఎడిఈ వెంకటేశ్వర్లు, సమ్మక్క-సారలమ్మ జాతర ఈఓ కాంతా రెడ్డి, జాతర కమిటీ ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరణం ఓ ముగింపు కాదు

### - వంగభద్రయ్య నేత్రదానం నిదర్శనం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

ఓసిపి 3లో విధులు నిర్వహిస్తున్న వంగభద్రయ్య (45) అకాల మరణం చెందినప్పటికీ, తన నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించి సజీవంగా నిలిచారు.పోతన కాలనీ, 72వ బ్లాక్, ఇంటి నంబర్ 696లో నివాసముంటున్న వంగ భద్రయ్య , ఓసిపిఉ3 బేస్ వర్క్ షాప్‌లో ఉద్యోగిగా పని చేస్తూ, తెల్లవారుజామున అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అకాల మరణం చెందారు.ఈ విషాద సమయంలో సదాశయ ఫౌండేషన్ 8వ కాలనీ పట్టణ అధ్యక్షులు అనంత రాములు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించగా, కుటుంబ పెద్దను



కోల్పోయిన అపార దుఃఖంలోనూ పెద్ద మనసుతో నేత్రదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు.వంగభద్రయ్య నేత్రాలను ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ద్వారా సేకరించి, హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించనుంది.ఈ కార్యక్రమంలో ఆయన తోటి ఉద్యోగులు,బుకిని నారాయణ, కుంట తిరుపతి, అనిల్ రెడ్డి, పొన్నం కుమారస్వామి పాల్గొన్నారు. వంగభద్రయ్య ఈ మహోన్నత సేవకు వారి కుటుంబ సభ్యులు భార్య శ్రీదేవి, కుమార్తెలు కావ్యశ్రీ, రమ్యశ్రీ, తండ్రి వంగ రాజమౌళి, తల్లి వెంకట్ లక్ష్మ,సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు, సలహాదారు నూక రమేష్,సలహాదారు మారెల్లి రాజిరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి,పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత,కుటుంబ సభ్యులను అభినందించి, సానుభూతి తెలిపారు.

## రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలు తొలగింపు

**సూర్య ఎలిగేడు**



నర్సాపూర్- అంబేద్కర్ చౌరస్తా-పూసాల ప్రధాన రహదారికి ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలను బుధవారం సర్పంచి పల్లెర్ల వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ గోసిక రవి జేసీబీ సాయంతో తొలగించారు. ఈ రోడ్డుకు ఇరువై పులా,మూల మలుపుల వద్ద పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు దట్టంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదానికి గురవుతున్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ఓదెల**

ఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామానికి చెందిన బైరి నరేష్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ, వ్యవసాయం చేసేవాడు. మంగళవారం నాడు ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి స్నేహితులతో మద్యం సేవించి రాత్రి ఆలస్యంగా ఇంటికి రాగా ఇంట్లో వాళ్ళు మందలిస్తూ ఇంత రాత్రి వరకు ఎటు పోయావు ఇలా తిరిగితే చూసిన ఊళ్ళో వాళ్ళు మన గురించి ఏమనుకుంటారు అని మందలించగా, ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని అదే రోజు రాత్రి ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంటుండగా గమనించి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం రోజు మృతిచెందినట్లు తెలుపగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

## ఆర్జీ-3 జీఎంగా బాధ్యతలను చేపట్టిన సుంకర మధుసూదన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్‌గా బుధవారం సుంకర మధుసూదన్ పదవి బాధ్యతలను చేపట్టారు. వారికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుంకర మధుసూదన్ బదిలీపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్‌గా వచ్చారు. వారు మాట్లాడుతూ అందరూ సమిష్టి కృషితో విధులు నిర్వహిస్తూ భద్రత, నాణ్యతతో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యలను సాధించుకోవాలని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కౌజుల శ్రీని వాస్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 25 కిలోల బియ్యం, నిత్యావసర సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మొహారాజ్ అహ్మద్ ఖాన్, కమాన్ పూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్, ఎండి.హైమద్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## కేజీవీల్స్‌తో రోడ్డుపై నడుస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో కేజీవీల్స్‌తో రోడ్డుపై నడుస్తున్న సుద్దాల గ్రామానికి చెందిన ఒజ్జ హరీష్ ట్రాక్టర్‌ను ఎస్సై చంద్రకుమార్ పట్టుకున్నారు. రోడ్లపై కేజీవీల్స్‌తో ట్రాక్టర్‌లు నడపడం వల్ల రోడ్లు చెడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని, కేజీవీల్స్‌తో రోడ్ల పైకి రాకూడదని,వచ్చినట్లయితే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. రైతులు, ట్రాక్టర్ యజమానులు పోలీస్‌కు సహకరించాలని కోరారు. ఈ మేరకు తహశీల్దార్ భషీరుద్దీన్ ట్రాక్టర్ యజమానికి హరీష్‌కు 5వేల రూపాయలు జరిమాన విధించారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**- రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్**

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో పర్యటించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, ఉద్యమకారులు ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమకారుల కోసం పాటు పడుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుల సదాశివ, సురేందర్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు కంటి పరీక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలంలోని రంగా పూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యా లయం ఆవరణలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం మూడో రోజులో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ సహకారంతోఎన్ఎస్ఎస్ వాలం టీర్లు ఇంటింటికి వెళ్లి కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామస్థులను శిబిరానికి తీసుకువచ్చారు. ఈ శిబిరంలో వందమందికి పైగా కంటి పరీ క్షలు నిర్వహించగా,వారిలో 37 మందికి కంటి పొరలు ఉన్నట్లు గుర్తించా రు. వారికి సంక్రాంతి పండుగ అనంతరం ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వ హిస్తామని రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఇందుకు అవసరమైన ఉచిత రవాణా,భోజన వసతులు కూడా కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. శిబిరం అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాలను శుభ్రపరి చారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, ఉపసర్పంచ్ కొండ శ్రావణ్,పంచాయతీ సెక్రటరీ గుమ్మడి సదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ. సమద్, అధ్యపకురాలు ఆమని పాల్గొన్నారు.

## గుండె పోటుతో సర్పంచ్ భర్త మృతి

**- సర్పంచ్ భర్త మృతితో గ్రామంలో విషాద ఛాయలు**

**- మృతి పట్ల గ్రామస్తులు కన్నీరు మున్నీరు**

**సూర్యమంథని రూరల్**



ఇటీవలే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పొట్ల లక్ష్మ భర్త పొట్ల వెంకటి గుండె పోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.మంథని మండలం మల్లారం గ్రామ సర్పంచ్ పొట్ల లక్ష్మ భర్త వెంకటి హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే అటువంటి వెంకటి మృతి చెందడం పట్ల గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు.పొట్ల వెంకటి సింగరేణి ఉద్యోగి సర్పంచ్‌గా పొట్ల లక్ష్మ గెలవడంలో భర్త వెంకటి కీలకపాత్ర పోషించారు.

## మీ ఇంటి పెద్దన్నగా చెబుతున్న...

# వ్యసనాలు వీడండి

**- సమాజంలో మంచి పౌరులుగా ఎదగండి - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- ప్రెస్ జేఏసీ, పోలీస్ శాఖ ఉమ్మడిగా అవగాహన సదస్సు - భారీగా హాజరైన విద్యార్థులు**

**సూర్య, రాయికల్**

జిల్లా పోలీస్ అధికారిగా రాలేదు,మీ ఇంటి పెద్దన్నగా చెబుతున్న చెడు వ్యసనాలు వీడండి, సమాజంలో మంచి పౌరులుగా ఎదగండి అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలో గల ఆర్ఆర్ గార్డెన్స్ లో జిల్లా పోలీస్ శాఖ, రాయికల్ ప్రెస్ క్లబ్(జేఏసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల( డ్రగ్స్) వ్యతిరేక అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డ్రగ్స్,మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించి భావితరాలకు ఆరోగ్యకరమైన,సురక్షతమైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని ఆయన తెలిపారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలకు బానిసలవడం వల్ల యువత భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు.విద్యార్థులు తమ లక్ష్యలపై దృష్టి సారించి,మంచి చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక,మానసిక ఆరోగ్య సమస్యలతో పాటు, కుటుంబాలు విచ్ఛిన్నం కావడం,నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు.డ్రగ్స్ సరఫరా, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోయే రోజుల్లో మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలక పాత్ర పోషించేది నేటి తరం విద్యార్థులేనని పేర్కొన్నారు. విద్యార్థుల దృష్టి పూర్తిగా తమ విద్య,కెరీర్‌పై ఉండాలని,నిషేధిత డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకూడదని సూచించారు.



అధిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు మత్తు పదార్థాలను ఆశ్రయించకుండా, సానుకూల మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు. స్నేహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగులు వేయరాదని హెచ్చరించారు. మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తోందని, అందులో భాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతోందని అన్నారు.మత్తు పదార్థాల నివారణ కోసం యువత,విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి "యాంటీ డ్రగ్స్ సోల్జరు లుగా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను స్నేహితులు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. డ్రగ్స్ లేని సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులే సమాజానికి మార్గదర్శకులని పేర్కొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి అవగాహన



పెంపొందించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో"మేము డ్రగ్స్ తీసుకోము. మా బంధుమిత్రులు, స్నేహితులు, చుట్టుపక్కల వారు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూసుకునే బాధ్యత మాదే. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వారికి అవగాహన కల్పిస్తాము"అని ప్రతిజ్ఞ చేయించారు.



**- మంచి లక్ష్యన్ని ఎంచుకొని, స్వల్ప వ్యవధి లోనే గమ్యం చేరుకోవాలి**

**- అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి**

డ్రగ్స్ గంజాయి తీసుకుంటే జీవితమే నాశనం అవుతుందని,విద్యార్థులు మంచి లక్ష్యన్ని ఎంచుకొని,స్వల్ప వ్యవధి లోనే గమ్యం చేరుకోవాలని అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా సహ విద్యార్థులు ఇతరులు చెడు అలవాట్లు అలవాటు చేసుకోమని,డ్రగ్స్ గంజాయి లాంటి వాటిని తీసుకోమని అడిగిన బలవంత పెట్టిన వాటిపట్ల దూరంగా ఉండి,సరైన సమయంలో ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు. తదనంతరం శాలువాతో పోలీస్ అధికారులకు, మండల అధికారులకు జర్నలిస్టు జేఏసీ సభ్యులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ రఘు చందర్,రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఎస్ఐలు సుధీర్ రావు,గీత,కృష్ణ,తహసీల్దార్ నాగార్జున,ఎంఈఓ రాఘవులు,ఎంపీవో సుష్మ, రాయికల్ మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడ కుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి రెడ్డి చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్, ప్రెస్ నిజ నిర్ధారణ కమిటీ సీనియర్ పాత్రికేయులు నాగమల శ్రీకర్,గుర్రాల వేణు,సింగిడి శంకరయ్య,కల్చరల్ కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,కార్యవర్గ సభ్యులు సింగని శ్యాంసుందర్, వాసం లింబద్రి,అనుపురం లింబాద్రిగౌడ్, ఇమ్మడి విజయ్,కల్లెం శ్రీనివాస్,తీగుళ్ల గోపి, సయ్యద్ రసూల్, 30 మంది పాత్రికేయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్ దీపాల ఏర్పాటు

**- సర్పంచ్ వేల్పుల విజయ**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం మందాడి పల్లి గ్రామంలో వివిధ వీధుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ వేల్పుల విజయ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ... గ్రామంలో పలు వీధుల్లో వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజల అవస్థను గమనించి గ్రామంలోని అవసరమైన వీధుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. నూతనంగా గ్రామంలో తాను సర్పంచ్ గా ఎన్నికయ్యానని, గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారంతో ముందుకు వెళ్తానని ఆమె అన్నారు.

## సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి

**- సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు పత్తి అనిత**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హుజురాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, వెంకట్రావు పల్లి గ్రామ సర్పంచ్ పత్తి అనిత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ... మండలంలోని పలువురు సర్పంచులు తన పై నమ్మకంతో తనను సర్పంచుల ఫోరం అధ్యక్షురాలుగా నియమించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయితీ సర్పంచులకు అండగా ఉంటానని, సర్పంచుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆమె అన్నారు.

## చిల్డ్రన్ హెూం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య తంగళ్లపల్లి**



చిల్డ్రన్ హెూం భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఆద్వర్యంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హెూం నిర్మాణ పనులను ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్, పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు.

## ఆర్యభట్ట గణిత ఛాలెంజ్‌లో పారమిత హెరిటేజ్ పాఠశాలకు అరుదైన గౌరవం

**సూర్య కరీంనగర్**



సీబీఎస్ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యభట్ట గణిత ఛాలెంజ్-2025-26లో పారమిత హెరిటేజ్ పాఠశాలకు అరుదైన గౌరవం దక్కింది. విజయవాడ రీజియన్ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు సి.హెచ్ వెంకట మోక్షత్, సి.హెచ్ శ్రీశాంత్, అగస్త్య విశ్రుత్‌లు దేశ వ్యాప్తంగా ఎంపికైన మొదటి 100 మంది ప్రతిభావంతుల జాబితాలో స్థానం సాధించారు.కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన నలుగురు విద్యార్థుల్లో ముగ్గురు పారమిత పాఠశాలవారే కావడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ ఘనత పాఠశాలకు మూడవసారి దక్కడం గర్వకారణమని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు తెలిపారు. డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## బీసీలకు చట్టబద్ధమైన సబ్ ప్లాన్ తక్షణమే అమలు చేయాలి

**సూర్య కరీంనగర్**



ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ) డిమాండ్ చేసింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కరీంనగర్ కలెక్టర్, ఆర్డీవోలకు వినతిపత్రం అందజేశారు. అలాగే మండల స్థాయిలో కూడా అధికారులకు ఫిర్యాదులు ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, చట్టపరమైన రక్షణ అవసరమన్నారు. బీసీలకు కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయకుండా ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. బీసీ సబ్ ప్లాన్ అమలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## శాతవాహన ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన రిజిస్ట్రార్

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలో నూతనంగా రిజిస్ట్రార్ ఉత్తర్వులు అందుకున్న ఆచార్య సతీష్ కుమార్ నేడు ఆర్ట్స్ కళాశాలను సందర్శించి తరగతులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. మొదటి సెమిస్టర్ విద్యార్థులకు మొదటి ఇంటర్నల్ పరీక్షలు జరుగుతుండగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు విద్యార్థులు, అధ్యాపకులు, పరిపాలనా అధికారులు ఒక తాటిపై రావాలని మన విశ్వవిద్యాలయాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో వైస్ ప్రిన్సిపాల్ డా. అబ్రారుల్ బాఖీ, డా. ప్రదీప్ రాజ్, హరికృష్ణ ఉన్నారు. పిజీ మొదటి సెమిస్టర్ మొదటి ఇంటర్నల్ పరీక్షలు నేడు ప్రశాంతంగా జరిగాయి. న్యాయ కళాశాలలో జరుగుతున్న ఇంటర్నల్ పరీక్షలలో విద్యార్థులు నేడు ఉపకులపతిని అభ్యర్థించగా 20% పైగా హాజరు శాతం ఉన్న విద్యార్థులకు మాత్రమే ఇంటర్నల్ రాయడానికి అనుమతించినట్టుగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య పి సతీష్ కుమార్ తెలిపారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహిళలు తమ ఆత్మ గౌరవం కాపాడుకుంటూ అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో డెమొక్రటిక్ సంఘ ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు మహిళా వార్డు సభ్యులకు సన్మానం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, డెమొక్రటిక్ సంఘ కో ఫౌండర్, సినీనటి రెజీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 10 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నానని.. మహిళా పాలకులు ఉన్నచోట ప్రజా సమస్యలు తగ్గుముఖం పడుతున్నట్లు పేర్కొన్నారు. ఫౌండేషన్ సాయంతో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసే విజయం సాధించడం అభినందనీయమని.. భవిష్యత్తులో మరిన్ని ఆకాంక్షలు ఉన్నత లక్ష్యలతో ముందుకు సాగాలని సూచించారు. అందరితో గౌరవంగా మెలుగుతూ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే మంచి పేరు దనంతటఅదే వస్తుందని వివరించారు. తమ్ముడు, భర్త, తండ్రి, కుమారుడు చెప్పినట్లు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని మహిళా వార్డు సభ్యులకు సూచిం చారు. సినీ హీరోయిన్, డెమొక్రటిక్ సంఘ కో ఫౌండర్ రెజీనా కసాండ్రా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల్లో అసాధారణ శక్తి ఉంటుందని..




సద్వినియోగం చేసు కుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి మహిళల ఆలోచనలు విన్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో 25 మంది మహిళలకు ప్రోత్సాహం అందించగా.. 18 మంది నామినేషన్ దాఖలు చేశారని.. ఇందులో 11 మంది మహిళలు వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ

## - జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌకు లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ టి పి సి సి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడడం సంతోషదాయకమనీ, సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలుగా పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీ పటిష్టత కోసం ఎంతగానో కృషి చేసినారని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ఎండగట్టి, ప్రజలకు చేరువైనారని, నేడు మానకొండూరు శాసనసభ్యులుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రజా పాలన ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నారని, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామకమైన సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఎండి తాజ్, బానోతు శ్రావన్ నాయక్, అహమ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, మూల రవీందర్ రెడ్డి, కుర్ర పోచయ్య, నిహాల్, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రహమాన్, పంజాల కృపా సాగర్, సలీముద్దీన్,కుంభాల రాజకుమార్, దన్ను సింగ్, కొమ్రుద్దీన్, అమీర్, స్వప్న శ్రీ, గోపు మల్లారెడ్డి, యనమల మంజుల, దీకొండ శేఖర్, జీడి రమేష్, తోట ఆంజనేయులు, బత్తుల రాజ్ కుమార్, ఇమామ్, అబ్దుల్ బారి, పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, హైమద్, మమత, గాలి అనిల్ కుమార్, దుబాసి కుమార్, తంగేళ్ల కిరణ్ కుమార్, బషీరుద్దీన్, సుదర్శన్, లక్ష్మణ్, కనకం విద్యాసాగర్, హస్తపురం తిరుపతి, బోయిని కృష్ణబాబు, తప్పట్లా అంజయ్య, మీసాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నామని విజేందర్ ఏకగ్రీవ ఎన్నిక

## - ప్రధాన కార్యదర్శిగా మేక శ్రీనివాస్...

**సూర్య, వీణవంక**




వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 18 మంది ఉప సర్పంచులు సమావేశమై వల్భాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా వల్భాపూర్ గ్రామానికి చెందిన నామని విజయేందర్, ప్రధాన కార్యదర్శిగా హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మేక శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**- సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**- నామని విజయేందర్**

ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు నామని విజేందర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఉప సర్పంచులందరికి కృతజ్ఞతలు అని, అలాగే కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇంచార్జీ ప్రణవ్ బాబుకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కుటుంబ సభ్యులకు, వివిధ పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ అందే శ్రీమతి కుమార్, జడల శ్రీకాంత్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, మాదాసు సంపత్, గొల్లపల్లి అనిల్, గాజుల రవీందర్, ఉయ్యాల రాణి రాజు, రాసపల్లి సంపత్, మేక శ్రీనివాస్, మడ్డి మహేష్, జగన్ రెడ్డి, మాదాసు సంపత్, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంనగర్ కాలనీలో యుజిడి పనులు ప్రారంభించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**

శాతవాహన యూనివర్సిటీ ఎదురు గల శ్రీరాంనగర్ కాలనీలో 15 లక్షలతో నిర్మించబోయే యుజిడి నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో అసలే డ్రైనేజీ వ్యవస్థ లేక దోమలు మరియు దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అటువంటి కాలనీలకు ప్రాధాన్యతనిచ్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం అనంతరం రోడ్లు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వరాల నర్సింగం, అస్తపురం రమేష్,ఆస్తపురం తిరుమల,మల్లిఖార్జున్,ఊరడి లత,మాధవ రావు,నవీన్ రావు,రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రిలోగా జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - రగుడు జంక్షన్ అభివృద్ధి పనుల పరిశీలన

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రానున్న శివరాత్రిలోగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. 3 కోట్ల 10 లక్షలతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. జంక్షన్ సుందరీకరణ, గ్రీనరీ, డివైడర్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్ల పనులు కొనసాగిస్తున్నారు. ఆయా పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, రానున్న శివరాత్రి వేడుకలకు సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పరిశీలనలో మున్సిపల్ డీవైఈఈ వాణి, ఏఈ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# సైబర్ నేరాల నియంత్రణలో విశేష సేవలు

## - పోలీస్ కానిస్టేబుల్ వసీం అక్రమ్‌కు బెస్ట్ ఎంప్లాయిూ అవార్డు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో పరిధిలో సైబర్ నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజలకు అవగాహన కల్పనలో 2025 సంవత్సరంలో విశేష సేవలు అందించినందుకు కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ వసీం అక్రమ్ కు బెస్ట్ ఎంప్లాయిూ అవార్డు ఉ 2025 లభించింది. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం, నగదు బహుమతులను తెలంగాణ రాష్ట్ర పోలీస్ డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపిఎస్, తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపిఎస్ అందజేశారు. సైబర్ మోసాలపై వేగవంతమైన చర్యలు చేపట్టడం,నేరస్తులను గుర్తించి వారిని పట్టుకోవడంలో తన వంతు కృషి చేస్తూ, బాధితులకు సత్వర సహాయం అందించడం, బ్యాంకులు, సంబంధిత శాఖలతో సమన్వయం సాధిస్తూ చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసేందుకు తనకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని పోలీస్ కానిస్టేబుల్ వసీం అక్రమ్ తెలిపారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాయకులు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి ఎమ్మెల్యే కవ్వంపల్లికి పదవి ఇవ్వడం సంతోషంగా ఉందంటూ ముఖ్యమంత్రికి, అధిష్టానానికి ఎస్సీ సెల్ మండలాద్యక్షుడు రెడ్డిగాని రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాద్యక్షుడు బండారి రమేష్ గౌడ్,ఎస్.ఎల్ గౌడ్,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

పిఆర్టియు (టిఎస్) హుజురాబాద్ మండల శాఖ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం హుజురాబాద్ ఎంఆర్సీ భవనం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్, హుజురాబాద్ మండల అధ్యక్షులు టి.మాధవ రావు, ప్రధాన కార్యదర్శి, భాగ్యరేఖ, రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు ఎల్. ఆగన్న, కే. రాములు, జి. సాంబమూర్తి, ఈ. లింగారెడ్డి, కే. రవీందర్, ఏ. రవి నాయక్, ఎస్. దామోదర్ రెడ్డి, ఏ. శ్రీనివాస్, కే. భాస్కర్ రెడ్డి, ఇ. పద్మ, సహిదా సల్మా, ఏ. శ్రీనివాస్, మమత, సిఆర్పీ దామోదర్, ఎంఆర్సీ బృందం మధు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో పకడ్బందీగా ఫిర్యాదుల పెట్టెల నిర్వహణ

## - మహిళా కానిస్టేబుల్ చేతికి తాళాలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫిర్యాదుల పెట్టెలను సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ఫిర్యాదులు పెట్టెల నిర్వహణపై స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, మహిళ కానిస్టేబుళ్లు, సిడిపివోలు, ఎంఈవోలు, హెడ్మాస్టర్లు, చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్లతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురైనా ధైర్యంగా తెలియజేసేందుకు ఫిర్యాదుల పెట్టే విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. లైంగిక వేధింపుల నుండి విద్యార్థులను కాపాడేందుకు ఈ ఫిర్యాదుల పెట్టెలు ఉపకరిస్తాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టెలు నిర్వహించాలని ఆదేశించారు. ఫిర్యాదులు పెట్టెలపై విధిగా హెల్ప్ లైన్ నెంబర్లు ఉండాలని




అన్నారు. పోలీస్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ, విద్య శాఖలు సమన్వయంతో ఈ ఫిర్యాదుల పెట్టెలు నిర్వహించాలని అన్నారు. వీటికి సంబంధించిన తాళాలు మహిళా పోలీసుల చేతిలో ఉంటాయని తెలిపారు. మహిళా పోలీసులు పాఠశాలల సందర్శించి ఫిర్యాదులను సేకరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్లు పిల్లలతో మమేకమై వారి ఫిర్యాదులను ధైర్యంగా తెలియజేసేలా ప్రోత్సహించాలని అన్నారు. స్నేహిత క్లబ్ మెంబర్లు ఉత్సాహంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. పాఠశాల పరిధిలో తప్పిదాలు, నేరాలు, లైంగికపరమైన వేధింపులు జరిగినట్లు తమ దృష్టికి వస్తే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. లేనిపక్షంలో అక్కడ జరిగే సంఘటనలకు వారు కూడా బాధ్యులై శిక్షర్హులవుతారని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె నిర్వహణకు మహిళా పోలీసును కేటాయించామని తెలిపారు. వారానికి ఒకసారి ఈ ఫిర్యాదులను సేకరించి మహిళా పోలీసులు నివేదిక పంపుతారని అన్నారు. అంతే కాకుండా సంబంధిత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారని అన్నారు. సోషల్ మీడియా ద్వారా లైంగిక వేధింపులు, రక్షణ చట్టాలు, హెల్ప్ లైన్ నెంబర్లు వంటి వాటిపై కూడా అవగాహన కల్పిస్తారని అన్నారు. విద్యార్థులు తమకు జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పరిష్కరి ంచేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# కేటీఆర్..సిరిసిల్ల మానేరు ఒడ్డుకు నిన్నే ఉరితీయాలి

**- అహం, బలుపు తగ్గించుకొని మాట్లాడు - రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి నీకు లేదు**

**- మానేరు ఇసుకను పందికొక్కులా తిన్నావు - నేరెళ్ల దళితులను ఇసుక లారీ తో గుద్ది చంపించావు**

**- బలుపు తగ్గించుకోకపోతే గుణపాఠం చెప్తాం - కేటీఆర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

**సూర్య కరీంనగర్**

రాహుల్ గాంధీని,సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. ఉరితీయాల్సింది రాహుల్ గాంధీని కాదని, మానేరు ఇసుకను పందికొక్కులా తిని వేలకోట్లు సంపాదించిన కేటీఆర్ నే మానేరు నది ఒడ్డుకు ఉరితీయాలని నరేందర్ రెడ్డి అన్నారు. నేరెళ్ల దళిత బిడ్డలను కేటీఆర్ ఇసుక లారీలతో గుద్దించారని, తెలంగాణ సంపదను చెరపట్టారని అందుకే కేటీఆర్ నే ఉరితీయాలని ఆయన అన్నారు.. రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని, విమర్శించే స్థాయి కేటీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన జరుగుతుంటే చూసి ఓర్వలేక కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని నరేందర్ రెడ్డి



మండిపడ్డారు కేటీఆర్, సిఆర్ కుటుంబ బండారాన్ని,వేలకోట్ల అవినీతి సామ్రాజ్యాన్ని ఆ ఇంటి ఆడబిడ్డ కల్వకుంట్ల కవితనే బయట పెడుతోందని నరేందర్ రెడ్డి అన్నారు.కల్వకుంట్ల కవిత ఆరోపణలకు సమాధానం చెప్పకుండా కేటీఆర్ మతితప్పి మాట్లాడుతున్నారని అన్నారు.పదేళ్ల పాలనలో ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇల్లు ఇవ్వలేదని, హామీ ఇచ్చిన సంక్షమ పథకాలు అమలు చేయలేదని,అలాంటి కేటీఆర్ తమను విమర్శిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు దగ్గర పెట్టుకోకపోతే కేటీఆర్ కు గుణపాఠం చెప్తామని,ఎక్కడ దొరికితే అక్కడ ఉరికిచ్చి కొడతామని, కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బల రుచి చూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు..అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రజలు కేసీఆర్ ను గెలిపిస్తే, జీతం తీసుకుని ఫామ్ హౌస్ లో పడుకుంటున్నారని, అందుకేనా జనం గెలిపించింది అని ఎద్దేవా చేశారు. అసలు కేకే మహేందర్ రెడ్డి సీటును సిరిసిల్లలో కేటీఆర్ లాక్కొని అత్తెసరు మెజారిటీతో తొలిసారి ఎమ్మెల్యే అయ్యాడని, అలాంటి కేటీఆర్ కు రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు.. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కేటీఆర్ కు తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు హెచ్చరించారు.


# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

## - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఓటర్ జాబితా ప్రక్రియ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల



పై వచ్చిన అభ్యంతరాల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు సందేహాలను వ్యక్తం చేయగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నివృత్తి చేశారు.

## బోయినపల్లి శివారులో కత్తిపోట్లు కలకలం..

**సూర్య బోయినపల్లి..**

బుధవారం రోజు సాయంత్రం బోయినపల్లి గ్రామ శివారులో కత్తిపోట్ల సంఘటన కలకలం రేపింది. బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం కోటి 79 లక్షల..

**సూర్య మల్యాల**



ప్రముఖపుణ్యక్షత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం 84 రోజుల గాను హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు ఆలయ హుండీ ఆదాయం రూ:కోటి 79 లక్షల35.866 వెండి బంగారం బ్యాగ్ లో వేసి సిల్ చేసి హుండీ లో భద్రపరిచారు విదేశీ కరెన్సీ నోట్లు 130 భక్తులు సమర్పించుకున్నట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో గుండి హరిహరనాథ్ ఆలయ అర్చకులు రామకృష్ణ రఘు తదితరులు పాల్గొన్నారు

## గడ్డి మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, ఇల్లందకుంట**



గడ్డి మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన లక్ష్మజిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే లక్ష్మజీపల్లికి చెందిన వేమా రాజు గత కొద్దీ రోజులుగా తాగుడుకు బానిసై తన భార్య తన పుట్టింటికి వెళ్లి రావట్లేదని దిగులు చెంది మనస్థాపంతో ఈనెల 2న గడ్డి మందు తాగితే అది గమనించి వెంటనే అతనిని వరంగల్ ఎంజీఎంకి చికిత్స నిమిత్తం తీస్కెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 05:30 కి మరణించాడని మృతుని తల్లి వేమా విమల పిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి మృతుని మరణానికి గల కారణాల గురించి పంచనామా చేసి దర్యాప్తు చేపట్టారు.

## గుర్తుతెలియని జంతు దాడిలో దూడ మృతి

**- చిరుత దాడి అనుమానాలు వ్యక్తం**

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన రైతు జాగిర్ శ్రీనివాస్ గౌడ్కు చెందిన సంవత్సరం నర వయసు గల దూడపై గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో దూడ మృతి చెందింది.సమాచారం అందుకున్న వెంటనే వెటర్నరీ డాక్టర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు. దాడి తీరును పరిశీలించిన అనంతరం ఇది చిరుత దాడి లేక హైనా దాడి కావచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దూడ మృతితో రైతు తీవ్రంగా నష్టపోయి విలవిలలాడుతున్నాడు. బాధిత రైతుకు తగిన న్యాయం చేయాలని, నష్టపరిహారం అందజేయాలని ఫారెస్ట్ అధికారులను గ్రామస్తులు,రైతు విన్నవించుకున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

**- 200 ఇసుక బస్తాలు స్వాధీనం**

**సూర్య - సుల్తానాబాద్**

మండలం లోని కదంబాపూర్ గ్రామం నుండి బొలెరో వాహనం లో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై చంద్రకుమార్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కదంబపూర్ మానేరు నుంచి మెట్ పల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మహేంద్ర బొలెరో వాహనాన్ని పట్టుకొని కదంబాపూర్ గ్రామానికి చెందిన వాహన యజమాని సయ్యద్ వలి మస్తాన్, షేక్ హైదర్ లపై కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని, 200 బస్తాలు ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చంద్ర కుమార్ తెలిపారు.



# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అవగాహన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**

శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇండస్ట్రీ R & Dశ్రీ రౌండ్ టేబుల్ మీటప్ – రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనాభిముఖతను, పరిశ్రమ–విద్యాసంస్థల అనుసంధానాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి వనరుల వ్యక్తిగా ప్రొఫెసర్ పుల్ల సమ్మయ్య, డైరెక్టర్ సెంటర్ ఫర్ మెటీరియల్స్, డీన్ (R & D) పాల్గొని, పరిశ్రమలో జరుగుతున్న తాజా పరిశోధనలు, మెటీరియల్స్ అభివృద్ధి R & D



ప్రాధాన్యతపై విశ్లేషణాత్మకంగా వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. సీహెచ్, శశికాంత్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, పరిశోధనాత్మక ఆలోచనల ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు R & D కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. డా. మహేష్ పోర్వాల్, డీన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, పరిశోధన అవకాశాలు, ప్రాజెక్టులు, పబ్లికేషన్లు, ఇన్నోవేషన్ ద్వారా_రీర్ అభివృద్ధి సాధ్యమని విద్యార్థులకు అవగాహన అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉత్సాహపరిచే ప్రేరణాత్మక ప్రసంగం చేస్తూ. పరిశోధన, ఇన్నోవేషన్, ఆంత్రప్రెన్యూర్షిప్ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇట్టి ప్రోగ్రాంలో 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర డిపార్ట్మెంట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీని మాజీ సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ కించపరచడం తగదు

**సూర్య జగిత్యాల**

ప్రధాని నరేంద్ర మోడీపై మాజీ సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ చేసిన వాక్యాలను భారత్ సురక్ష సమితి నాయకులు ఖండించారు. బుధవారం జగిత్యాలలోని కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో నాయకులు ఏసిఎస్ రాజు న్యాయవాది పుప్పాల సత్యనారాయణ అక్కినపెల్లి కాశీ నాదం మాట్లాడుతూ ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా చెప్పుకుంటూ ఇతర దేశాల మీద ఆధిపత్యం చెలాయిం చడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ప్రపంచంలోనే అత్యధిక చమురు నిలువలు కలిగిన వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోను సైనిక దాడి ద్వారా ఎత్తుకొని వెళ్ళింది. దీన్ని ఉదాహరిస్తూ మాజీ ముఖ్యమంత్రి అయినా పృథ్వీరాజ్ చౌహాన్ వెనుజులకు జరిగినట్టే మన దేశానికి కూడా జరుగుతుందని మన ప్రధానిని కూడా ట్రంప్ ఎత్తుకొని పోతాడని దేశ ప్రధాని నరేంద్ర మోడీనీ కించపరిచే విధంగా మాట్లాడటం దుర్మార్గమని పేర్కొన్నారు. భారతదేశం వెనిజులా లాంటి దేశం కాదని ప్రపంచంలోనే శక్తివంతమైన అన్వాస్త్రాలు కలిగిన దేశమని ఎలాంటి దాడినైనా ఎదుర్కోగల సత్తా కలిగిన దేశమని ప్రధాని మోడీ ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన నాయకుడని ట్రంపును కూడా ఎదుర్కొనే సత్తా కలిగినవాడని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయవాది అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు ఆరవ లక్ష్మీ, వేముల దేవరాజం, బాసెట్టి దుబ్బరాజం, నరేందుల శ్రీనివాస్, న్యాయవాది అనుమల్ల భుజంగం, గాదాసు భూమన్న, చిలుక రాజన్న, వేముల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ అంబులెన్సులు

**- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రైతుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంబులెన్స్ లు ఏర్పాటు చేసిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డిలు తెలిపారు. బుధవారం హైదరాబాద్ లో నిర్మలరెడ్డి, కిషన్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టె రైతు సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నాధన్నారు. రైతు భరోసా, రైతుల రుణమాఫీ, పంటలకు మద్దతు ధర కల్పించడం, సన్న వడ్లకు అదనంగా ? 500 బోనస్, ఇప్పుడు విద్యుత్ అంబులెన్సు లు ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. 1912 కి సమాచారమిస్తే విధ్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. వారానికి 3 రోజులు అధికారులు రైతుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసేందుకు పొలాల్లో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించనున్నారని వారు తెలిపారు. అన్నదాతలకు అదనంగా లోడ్ ఉంటే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం విధ్యుత్ ఇబ్బందులను తొలగిస్తుందని నిర్మలా రెడ్డి, కిషన్ రెడ్డి లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షమ కార్యక్రమాలను అర్హులైన వారికి అందజేయడంలో అధికారులు శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు.

## మహిళల చదువు ఇంటికి వెలుగు

**- మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి**

**సూర్య జమ్మికుంట**



అమ్మకు అక్షరమాల పై ఆర్పీలకు, ఓబీలకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా టిఎంసి మల్లీశ్వరి సిఆర్పిలు అరుణ, శోభరాణిలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఏ విధంగా చదివించాలి అనే అంశంపై ప్రతి ఒక్కరికి విశదీకరంగా వివరించారు. విజ్ఞనం, వివేకం తెలుసుకోవాలని, నవసమాజ స్థాపనకు భాగస్వామ్యం కావాలని వారు అన్నారు. మహిళలు చదువుకుంటేనే ప్రతి ఇల్లు చదువుకుంటుందన్నారు. అక్షరాస్యత, ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యనత కీలకమైనవి, ఇవి ఉంటేనే నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా సాగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు, ఆ పైబడిన చదువుకొని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు, కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫైట్ ఇవ్వబడుతుందన్నారు. తద్వారా పై చదువుకు కొనసాగించవచ్చన్నారు. వయస్సు దాటిపోయింది ఇప్పుడు చదువు వస్తుందా...? ఇప్పుడు అవసరమా ..? అనుకొనే వయోజనులలో ఏ వయసులోనైనా చదువు వస్తుందన్నారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## కేజిబివి ప్రత్యేక అధికారులకు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కేర్ టేకర్లు కం వార్డెన్లకు శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జగిత్యాల పెద్దపల్లి జిల్లాల కేజీబీవీ ప్రత్యేక అధికారులకు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కేర్టేకర్లు కం వార్డెన్ లకు కలిపి సంయుక్తంగా జగిత్యాల కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాలులో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ .లత బుధవారం ప్రారంభించారు. ఇట్టి శిక్షణను తప్పనిసరిగా వినియోగించుకొని బాలిక విద్య ఆవశ్యకతను , వారి ఆరోగ్య ప్రాముఖ్యతను ,కేజీబీవీ బడ్జెట్ సద్వినియోగం గురించి తెలుసుకోవాలన్నారు. పాఠశాలలోని డిజిటల్ టెక్నాలజీ వినియోగం గురించి, శారీరక మానసిక ఆరోగ్య విషయాలపై ఈ ఐదు రోజులలో మంచి అవగాహనను ఏర్పరచుకొని మీమీ పాఠశాలల్లో శిక్షణలో నేర్చుకున్న అంశాలను బాధ్యతగా నెరవేర్చుతూ బాలికల విద్యా ప్రగతికి బాటలు వేయాలని ఆకాంక్షంచినారు. ఇటి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే .రాము, మాస్టర్ ట్రైనర్స్ జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు సత్యనారాయణ, నీరజ చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.




## జిల్లాల మండలాల పునర్విభజనతో పాటు జోన్ లను పునర్విభజించాలి

**- ఉమ్మడి జిల్లాలను జోన్ లుగా ప్రకటించాలి**

**- తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మశీడ్ల భాస్కర్**

**సూర్య గన్నేరువరం**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే జిల్లాల మండలాల పునర్విభజన తో పాటు జోన్ లను కూడా పునర్విభజించాలని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని గుండ్లపల్లి లో బుధవారం మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జోన్ లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. జోన్ ల ప్రకటన శాస్త్రీయంగా లేదని అన్నారు. ప్రస్తుత జోన్ ల పునవ్యవస్థీకరణ చేసి ఉమ్మడి జిల్లాలను జోన్ లుగా ప్రకటించాలని అన్నారు. ఉమ్మడి జిల్లాల జోన్ ల ఏర్పాటుచేసి ఉమ్మడి జిల్లాల జోన్ల పరిధిలో బదిలీలు చేపడితే ఉద్యోగులకు పెనుబండారంగా మారిన 317 అలాగే స్పౌస్ ఉద్యోగుల సమస్యలు తీరుతాయని అన్నారు. ఉమ్మడి జిల్లాల జోన్లు శాస్త్రీయ బద్ధంగా ఉంటాయని ఉద్యోగులకు నిరుద్యోగులకు వెసులుబాటుగా ఉంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోన్ల పునర్విభజన చేపట్టాలని అన్నారు.

## నర్సాపూర్ లో అంగన్వాడీ సెంటర్ లో సీమంతం

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామం లో అంగన్వాడి కేంద్రంలో సీమంతం వేడుక ఉ గర్భిణీ స్త్రీలకు గుడ్ల పంపిణీ, అన్నప్రసాన్న గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పోషకాహారం అందించేందుకు గుడ్ల పంపిణీ చేయడంతో పాటు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, సమతుల ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించాలని మున్సిపల్ కమీషనర్ కు వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ స్పందనకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ రోడ్డు వైపు రిజిస్ట్రేషన్ కార్యాలయం కూడలిలో ప్రో.జయశంకర్ విగ్రహం వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని అనేక మంది ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు సైతం కోల్పోయారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇదే కూడలి వద్ద నర్సింగ్ కళాశాల, గణేష్ మందిరం, జిల్లా కార్యాలయాల సముదాయానికి వెళ్లే దారి, ఫంక్షన్ హాల్, అపార్ట్ మెంట్లు ఉన్నాయని, ఈ నేపథ్యంతో వాహనాల రద్దీతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు మధ్యలో చెట్లు పెరిగి దూరం నుండి వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు దాటుతున్న క్రమంలో అనేక మంది రోడ్డు ప్రమాదాల భారిన పడ్డారని వినతి పత్రంలో తెలిపారు. ఆర్టిసి బస్ డిపో చౌరస్తా నుండి జయశంకర్ విగ్రహం చౌరస్తా వరకు ఎడమ వైపు వ్యాపారులు తమ దుకాణాల బోర్డులను రోడ్డు కనిపించకుండా ముందుకు వచ్చి పెట్టడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమన్నారు. కావున ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని మధుసూదన్ రెడ్డి కమీషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 'రైతు పొలం బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ ఏడీ శ్రీనివాస్, ఏవో రాజేందర్, ఏఈ రమేష్, రైతులకు విద్యుత్ వినియోగం, భద్రతపై అవగాహన కల్పించారు. క్షత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. అన్నదాతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వీర్నపల్లి మండల కేంద్రంలో విద్యుత్ బకాయిలు చెల్లించేది ఉందో వారు విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం లైన్మెన్ కిట్టు, గోవిందు, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి.

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే. - ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ లో ఎస్పీ సందర్శన.**

**సూర్య. ఇల్లంతకుంట**

ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలిసింగ్ పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే పేర్కొన్నారు. బుధవారం ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్పీ తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిసరాలు,వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ సంబంధి ంచిన పలు రికార్డులను తనిఖీ చేసి,స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు ఈసందర్భ ంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు



తీసుకోవాలన్నారు.గతంతో పోలిస్తే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని తెలిపారు. కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని,ఫైళ్లను క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధికారులు,సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు.సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని,అసాంఘిక కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై వెంటనే సమాచారం అందించేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు.మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ సిరిసిల్ల అశోక్, సిబ్బంది ఉన్నారు.

## ప్యారాకట్ గడ్డి మందు వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో బుధవారం డాక్టర్ మహేశ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ప్యారా కట్ గడ్డి మందు వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆరోగ్యం భూసారం కాపాడాలంటే అత్యంత ప్రమాదకరమైన గడ్డి మందుల వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులు అవలంబించడం అనివార్యం అని సూచించారు. అలాగే, ప్రతి గ్రామంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించి ప్యారాకట్ వంటి మందుల ప్రమాదాల గురించి రైతులకు సరైన సమాచారం చేరేలా చూడాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. ప్యారాకట్ గడ్డి మందు వాడకంతో రైతుల ఆరోగ్యంపై కలిగే ప్రమాదాలు, చర్మం, కళ్ళు, శ్వాసకోశంపై వచ్చే దుష్ప్రభావాలను వివరించారు. భూసారం తగ్గడం, నేల సూక్ష్మజీవుల నాశనం, నీటి కాలుష్యం వంటి పర్యావరణ సమస్యల గురించి ఉదాహరణలతో వివరించారు. ప్యారాకట్‌కు ప్రత్యామ్నాయంగా సురక్షత గడ్డి మందులు, యాంత్రిక కలుపు నియంత్రణ, సేంద్రీయ పద్ధతుల వినియోగం గురించి సూచించారు అనంతరం గ్రామంలో వృద్ధులకు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ డిఎస్పి రఘు చందర్ మల్యాల సిఐ రవి ఎస్ఐ నరేష్ జగిత్యాల అగ్రికల్చర్ ఆఫీసర్ భాస్కర్ స్థానిక సర్పంచ్ దారం ఆదిరెడ్డి ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి వార్డు సభ్యులు ముత్యంపేట గ్రామ విడిసి అధ్యక్షులు సామ మైపాల్ రెడ్డి గారు ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి మ్యాక లక్ష్మణ్ నల్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన

**సూర్య సిరిసిల్ల టౌన్**



స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో భాగంగా సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టే దిశగా వాణిజ్య వ్యాపార ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న వ్యాపారులపై జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార వర్గాలు,దుకాణదారులకు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి,ప్రజారోగ్యానికి కలిగే నష్టాలపై వివరిస్తూ,పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాల్సిన అవసరాలపై అవగాహన కల్పించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ నిబంధనలను వివరిస్తూ నిబంధనలు ఉల్లంఘించి న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సిరిసిల్లను శుభ్రంగా నిలుపు కోవడానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించి,గుడ్డ సంచులు,కాగితపు కవర్లు వంటి పర్యావరణహిత పదార్థాలను వినియోగించాలని మున్సిపాలిటీ అధికారులు వ్యాపారులకు,ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని ఆదర్శ విద్యాలయం ప్రాథమికొన్నత పాఠశాలలో 7వ తరగతి చదివిన 2010-11 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక కటుకం సంగయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ కీర్తి శేషులు అల్లె సంగయ్య స్మారకర్తం రెండు నిముషాలు మౌనం పాటించారు. గత స్మృతులను విద్యార్థులు నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లె సతీష్, ఉపాధ్యాయులు ఆడెపు హరీష్, కొక్కుల మమత, రుద్ర సౌజన్య, రానవేణి మమత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ మంత్రులు

**సూర్య - కథలాపూర్**



బి ఆర్ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డిని బుదవారం భూషణ్ రావు పేట లో మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ లు వేరువేరుగా పరామర్శించారు. బాపురెడ్డి తల్లి లోక నర్సమ్మ మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ,మృత దేహాన్ని నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చలిమెడ లక్ష్మ నరసింహా రావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డి,హరి చరణ్ రావు, ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, గడ్డం భూమ రెడ్డీ,నాగం భూమయ్య, వర్ధినేని నాగేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్,గడ్డం స్వామి రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధితో పాటు శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలి

**- ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలి**

**- జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాల అభివృద్ధితో పాటు శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. రామగిరి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో బుధవారం డిపిఓ వీరబుచ్చయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటి పన్నులు త్వరితగతిన వసూలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, కంపోస్టు తయారీ,నర్సరీ లో బ్యాగ్ ఫిల్లింగ్, త్రాగు నీటి సరఫరా , అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్, ఇతరత్ర నిర్మాణాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బద్రి శైలజ రాణి, సిడిపిఓ పుష్ప లత, ఈసీ మౌనిక, పంచాయతీ సెక్రటరీ లు, ఈ-పంచాయిత్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి మాజీ ఎంపిపి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పరమార్శ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని వెల్జీపూర్ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ తాతఎ నాయిని రాజిరెడ్డి మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కానిపేట సర్పంచ్ కోమటి రెడ్డి బాస్కర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బిఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వంచే చంద్రారెడ్డి,రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోళ్ళకోమటి శంకర్ యాదవ్,మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల బాల్ రెడ్డి, చిలివెరి స్వామి రెడ్డి, బొజ్జ శ్రీనివాస్,సుధగొని బాలయ్య, మాందాటి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రామభద్రుని పల్లి ,నామాపూర్, పెగడపల్లి గ్రామాలలో బుధవారం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల ఆవరణలో ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను మహిళలకు గ్రామ సర్పంచులు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ చీర పథకం కింద కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓరగల అరుణ శ్రీనివాస్, కాశన వేణి కుమార్, ఆసంపల్లి రజిత రమణాకర్ ఉపసర్పంచ్లు, బత్తుల ప్రదీప్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ని సన్మానించిన మండల విద్యాధికారి

**సూర్య గంగాధర**



మండలంలో ని ఒద్యారం జిల్లాపరిషత్ హైస్కూల్లో విద్యార్థులు తో పరిచయ కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేసి సర్పంచ్ చౌడబోయిన ఉమా, ఉమా-మధు సర్పంచ్ పండుగ గగన్ కుమార్, వార్డు సభ్యుల కూ సన్మానం నిర్వహించినట్లు మండల విద్యాకారి ప్రభాకర్ రావు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయమునకు సమస్యల గురించి పారిశుధ్యం నీటి సౌకర్యం స్ట్రీట్ లైట్లు గురించి తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో గౌరీ రమేష్ పంచాయతీ కార్యదర్శి రేణుక కారోబార్ ఉదయ్ కుమార్, వార్డు సభ్యులు అనంతరావు అశోక్ కృష్ణ మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య పెగడపల్లి**



మండలంలోని మద్దులపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (చీ=జు+ూ) కింద గొర్రెల షెడ్డు మంజూరు అయ్యింది. లబ్ధిదారుడు భుక్య వినోద్‌కు మంజూరైన గొర్రెల షెడ్డునిర్మాణానికి బుధవారం సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులందరూ తప్పనిసరిగా షెడ్డులు నిర్మించుకొని పశువులను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. షెడ్డుల్లో పశు వులను ఉంచడం వల్ల ఎండ, వర్షం మరియు చలి నుంచి పశువులకు రక్షణ లభించి పశుసంపద అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్,టెక్నికల్ అసిస్టెంట్ నాని, వార్డు సభ్యులు అజ్మీర జ్యోతి, గుర్రం లత, ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్, అజ్మీర గంగాజల, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, రైతులు మిట్టపల్లి రమేష్ రెడ్డి, ఉక్క నాయక్, నల్ల తిరుపతి రెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

## - హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు

సూర్య, హుజురాబాద్:
వివిధ అవసరాల నిమిత్తం ప్రయాణాలు చేసే సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ – వరంగల్ ప్రధాన రహదారి పై వాహనాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం వారికి రోడ్డు భద్రత లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి వాహనదారుడు విధిగా పాటించిన నాడే ప్రమాదాలను నివారించ వచ్చునని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని



సూచించారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్లపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని, రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని కోరారు. ఈ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరిలో ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని తెలిపారు. ప్రమాదాలను అరికట్టడం, వాహనాలు నడపడం, అతివేగం వల్ల దుష్పరిణామాలు, ఆ తర్వాత ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు. హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ పెట్టుకోండి, మొబైల్ ఫోన్ వాడకండి, తాగి నడపకండి అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించండి, సంకేతాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హెూంగార్డ్ బుర్ర సురేష్, డ్రైవర్స్ పాల్గొన్నారు.



## నూతన పాలకవర్గంతో గ్రామసభ.. ప్రతి పౌరునికి జవాబి దారితనం ఉండేలా చూస్తాను.. సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్..

సూర్య, బోయినపల్లి :
మండలం తడగొండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామసభ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యకలాపాలపై పర్యవేక్షణ, సామాజిక న్యాయం ఉంటాయని ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించి పారదర్శకతను పెంచుతానని సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను చేపడతానని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాన్ని పర్యవేక్షించారు పిల్లలతో కలిసి నూతన పాలకవర్గం భోజనం చేసి సమస్యలు ఉంటే మా పాలకవర్గాన్ని దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ చేపురి వెంకటేష్, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి,కార్యదర్శి సుమలత, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు ,ఉపాధ్యాయులు ,అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

సూర్య - కథలాపూర్
మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను జిల్లా పద్మశాలి కమ్యూనిటీ కార్యవర్గ సభ్యుడు పులి



హరి ప్రసాద్ బుధవారం ఘనంగా సన్మానించారు. గంబీర్ పూర్ సర్పంచ్ గుంటుక మనోహర్, వివిధ గ్రామాల ఉప సర్పంచి, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వాసాల బుచ్చి రాజం, బోగరి గంగాధర్,ప్రవీణ్,సురేష్బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న పవర్ లుమ్ కార్మికుల ధర్నాను విజయవంతం చేయండి.. ముషం రమేష్


సూర్య, సిరిసిల్ల టౌన్
వర్కర్ టూ ఓనర్ పథకం కింద 1104 పవర్లూమ్ కార్మికులకు నాలుగు పవర్ లూమ్స్ ను,60 వార్పిన్ మిషన్లు వార్పిన్ కార్మికులకు వెంటనే అందించాలంటూ జనవరి 9 శుక్రవారం రోజున చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్ద జరిగే



ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ పిలుపు నిచ్చారు.సిరిసిల్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు కూరపాటి రమేష్,ముశం రమేష్ మాట్లాడుతూ కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పనలో భాగంగా సిరిసిల్ల పెద్దూరులో ఏర్పాటు చేసిన వర్కర్ టూ ఓనర్ పథకానికి సంబంధించి 1104 మంది పవర్లూమ్ కార్మికులకు వెంటనే నాలుగు పవర్లూమ్స్ చొప్పున ప్రభుత్వం మంజూరు చేసి కార్మికులకు అందించి కార్మికులను యజమానులు చేయాలని,వర్కర్ టూ ఓనర్ షెడ్లలో 60 వార్పిన్లను వార్పిన్ కార్మికులకు అందించాలని,వైపని కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకం వర్తింపచేయాలని,ఇందిరా మహిళ శక్తి చీరలకు పవర్లూమ్ కార్మికులతో పాటు వార్పిన్, వైపని అనుబంధ రంగాల కార్మికులందరికీ 10% యారన్ సబ్సిడీ అందించాలనే డిమాండ్లతో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జనవరి -9 శుక్రవారం రోజున ఉదయం10 గంటలకు బి.వై.నగర్ లోని చేనేత శాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ ఇట్టి ధర్నా కార్యక్రమానికి పవర్లూమ్ కార్మికులతో పాటు వార్పిన్,వైపని అనుబంధ రంగాల కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షలు కోడం రమణ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా రాజు

సూర్య, హుజురాబాద్.
హుజురాబాద్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బొత్తలపల్లి గ్రామ ఉపసర్పంచ్ పంజాల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో మండలంలోని ఉపసర్పంచుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ఉపసర్పంచ్ ల హక్కుల కోసం పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని, అధ్యక్షునిగా తాను గెలవడానికి



సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్లు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ , అశోక్ కుమార్ , గిన్నారపు మహేందర్, అవుల సంపత్, అజయ్, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి, బిక్షపతి, బాలరాంరెడ్డి, నరేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలి

### - చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పసుల బాలరాజు

సూర్య, సెంటినరీ కాలనీ
సింగరేణి సంస్థలో భద్రతా సిబ్బంది ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పసుల బాలరాజు అన్నారు.సింగరేణి సంస్థ రామగుండం ఏరియా కి



సంబంధించిన ఆర్జీ–1,ఆర్జీ–2, ఆర్జీ–3 డివిజన్ ల కు చెందిన భద్రతా విభాగపు సిబ్బందితో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సెక్యూరిటీ సిబ్బంది సరియైన డ్రెస్ కోడ్ తో సమయపాలన, క్రమశిక్షణ పాటిస్తూ, అప్రమత్తతో వ్యవహరిస్తు, సంస్థ ఆస్తులను పరిరక్షించాలన్నారు. విధులు నిర్వహించేటప్పుడు రిలీవర్ ఇచ్చిన చార్జీని సరిగా ఉందా లేదా చూసుకోవాలని, దొంగలు కొత్త ఎత్తుగడలతో చోరీలకు ప్రయత్నిస్తుంటారని, వాటిని సమయస్ఫూర్తితో ఎత్తులకు పై ఎత్తులతో చోరీలు జరుగకుండా చూడాలన్నారు. దొంగలు వచ్చినట్లైతే వెంటనే పెట్రోలింగ్ పార్టీకి, షిఫ్ట్ ఇంచార్జ్ కి వెంటనే సమాచారమందించి దొంగతనం జరగకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగు సూచనలు చేశారు. అనంతరం ఓసీపీ–3 ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ ను సందర్శించి క్వారీలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకొని వాటికి వాడుతున్న మెటీరియల్ ను, కేబుళ్ళ భద్రతా ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ జీఎం మాలోత్ రాముడు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ లు షరీఫ్ మహ్మద్(ఆర్జీ–2), మండల వీరారెడ్డి(ఆర్జీ–2), ఏ.షబిరుద్దిన్(ఆర్జీ–3), సీనియర్ ఇన్ స్పెక్టర్ పోగుల స్వామి, జూనియర్ ఇన్ స్పెక్టర్ లు పుట్టపాక రాజయ్య, అక్బర్ అలి, మూడు ఏరియాల జమేదార్లు, సెక్యూరిటీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తక్కల్లపల్లి ఉన్నత పాఠశాల లో మాదిరి ఎన్నికల నిర్వహణ

సూర్య - కథలాపూర్
మండలంలోని తక్కల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాదిరి ఎన్నికల నిర్వహణ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు జక్కుల



లక్ష్మ నర్సయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే అధికారులుగా ఉండి ఎన్నికల నిర్వహణ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఎన్నికలలో పాల్గొనడం ద్వారా రాజకీయ అవగాహన కల్గి సమాజంలో ప్రజలకు సేవ విధానం రాజకీయ పార్టీల ద్వారా, పదవుల ద్వారా ఎ విధంగా ఉంటుందో తెలుసుకోవడం జరిగిందని అన్నారు.ఈ ఎన్నికల్లో పాఠశాల నాయకునిగా తాల్లపల్లి మహేందర్, ఉప నాయకునిగా కల్లెడ నిఖిల్ లు గెలుపొందారని, వారికి బహుమతులను అందజేసి వారితో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, గంగాధర్, శ్రీహరి, ఖాలీద్ పాషా, హరినాథ్, చంద్ర మౌళి,సత్యనారాయణ, ప్రశాంత్,రాజేష్, రషీద తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించాలి.. అధ్యక్షులు చందర్ రావు

సూర్య, సిరిసిల్ల టౌన్
డిసెంబర్ 3న ప్రపంచ దివ్యం గుల దినోత్సవం నిర్వహించ కపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి



దివ్యాంగుల దినోత్సవం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చందర్ రావు డిమాండ్ చేశారు.బుధవారం రోజున దివ్యాంగులు జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చందర్ రావు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతోందని డిసెంబర్ 3న జరగాల్సిన దివ్యాంగుల దినోత్సవం జరపకపోవడమే నిదర్శనమని అన్నారు.గత ప్రభుత్వం దివ్యాంగులకు మనోధైర్యం కలిగించేందుకు దివ్యంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించిందని ప్రస్తుతం ఆ ఊసే లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగుల దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఉపాధి కల్పన కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి 16 మంది ఉపాధి కల్పించడం సంతోషం అయినప్పటికీ వారికి ఆరు నెలలుగా జీతాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ప్రతి నెల జీతం వచ్చేలా అధికారులు చొరవ చూపాలని చంద్రరావు కోరారు.

## సొంత గూటికి చేరిన యువనేత మద్దుల

సూర్య, వీణవంక:
యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ సొంతగూటికి చేరారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి



కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాషాయ పార్టీలో చేరారు. ప్రశాంత్ కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వయంగా పార్టీలోకి ఆహ్వానించారు. కృష్ణారెడ్డి బిజెపి కండువా కప్పి యువ నాయకుడు ప్రశాంత్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ప్రశాంత్ గతంలో బిజెపిలో క్రియాశీలకంగా పని చేసిన సంగతి తెలిసిందే. కరోనా కష్టకాలంతో పాటు ఇతర సందర్భాల్లోను పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచిన మద్దుల ప్రశాంత్ పటేల్ బిజెపిలో చేరడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు చెన్నమనేని నరసింహా రాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో చర్చనీయాంశంగా మారిన డంపింగ్ యార్డ్...?

## - మున్సిపల్ మంత్రిని కలిసే యోచన - స్పందన రాకపోతే హైకోర్టుకు... సబ్బని వెంకట్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ విషయం హుజురాబాద్ లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వరంగల్ జిల్లా మడికొండలో ఉన్న డంపింగ్ యార్డ్ ను ప్రజల, ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మేరకు అక్కడి నుంచి హుజురాబాద్ లో ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం పై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఏర్పాటు పై వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. చాప కింద నీరులా హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ - సిర్సపల్లి గుట్టల మధ్యలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించి దానికి 22 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఈ డంపింగ్ యార్డ్ లో కరీంనగర్, వరంగల్, సిద్ధిపేట మున్సిపల్ కార్పొరేషన్ లతో పాటు హుజురాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, పరకాల, వర్ధన్నపేట మున్సిపాలిటీల నుండి చెత్తను తీసుకొని వచ్చి హుజురాబాద్ వద్ద ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ లో డంపు చేయడమే కాకుండా రీసైక్లింగ్ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన చేసింది. డంపింగ్ యార్డ్ వల్ల కొంత మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వ అధికారులు చెబుతున్నప్పటికి దానివల్ల భవిష్యత్తులో జరగబోయే నష్టం మెల్లమెల్లగా స్థానిక ప్రజలకు తెలియడంతో తీవ్ర ఆందోళన చెందుతూ దానిని హుజురాబాద్ లో ఏర్పాటు చేయకుండా ఉండేందుకు కొంత మంది యువకులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు ముందుకు వచ్చారు. సిర్సపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త, సాఫ్ట్ వేర్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్



ముందుగా స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో వచ్చే వాతావరణ కాలుష్యం, భూగర్భ జలాల మార్పు ఇతర సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి వివిధ రకాల వీడియోలను సోషల్ మీడియాలో పంపించి ప్రజల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల కలిగే నష్టాలను అవగాహన కల్పించారు. ఇంతే కాకుండా పలువురు యువకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు సైతం తహశీల్దార్ కు, ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కాగా ఇటీవల ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం దృష్టికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలు భవిష్యత్తులో ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలను, క్యాన్సర్ వ్యాధి బారిన పడతారని, అనేక నష్టాలు వస్తాయని సబ్బని వెంకట్ తీసుకువెళ్లడంతో కోదండరాం మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు ఆ ప్రాంత పరిస్థితులపై పడే దుష్పరిణామాల గురించి తనకు తెలుసని, ప్రత్యక్షంగా హైదరాబాద్ సమీపంలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రాంత ప్రజల దుస్థితిని తాను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, అలాంటి పరిస్థితి హుజురాబాద్ ప్రాంత వాసులకు రాకుండా ఉండేందుకు సబ్బని వెంకట్ స్పందించి ముందుకు రావడం అభినందనీయమని, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆయన దీనికి ముందు ఉండడం మంచిదని, ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తానని సబ్బని వెంకట్ కు, గ్రామస్తులకు కోదండరాం హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో మంగళవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ సైతం హుజురాబాద్ డంపింగ్ యార్డ్ పై మాట్లాడడం, ఏర్పాటు ప్రతిపాదన విరమించుకోవాలని కోరడం తో డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు హుజురాబాద్ ప్రాంతానికి కలిగే నష్టం అందరికీ అవగతం అయింది. దీంతో డంపింగ్ యార్డ్ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు అఖిలపక్షంగా ఏర్పడడానికి సన్నాహాలు పెరిగాయి. మొదటి నుండి డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రజల ఆరోగ్య రక్షణ కోసం, పర్యావరణాన్ని కాపాడడం కోసం కృషి చేస్తున్న సబ్బని వెంకట్ మాట్లాడుతూ... ప్రజల బాగోగులు పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, త్వరలోనే హుజురాబాద్ లోని అన్ని రాజకీయ పక్షలు, మేధావులు, ప్రజా సంఘాలను కలుపుకొని మున్సిపల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలుస్తామని అన్నారు. మంత్రిని కలిసిన తర్వాత కూడా ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో వెనక్కి తగ్గకపోతే ప్రజా ప్రయోజనాల కోసం హైకోర్టులో పిటిషన్ వేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# విశ్వ హిందీ దివస్ వేడుకలు అమోఘం.

## - హిందీ భాషా నైపుణ్యాల ప్రదర్శనలో విద్యార్థుల 'కేక.

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడిలో 'విశ్వ హిందీ దివస్ వేడుకలు అమోఘం! రాష్ట్రంలోనే తొలిసారిగా వినూత్న కార్యక్రమం - ముఖ్య అతిథులుగా సెక్టోరియల్ అధికారులు ఆంజనేయులు, శ్రీనివాస్ కరీం నగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో 'ప్రపంచ హిందీ దినోత్సవం - 2026' వేడుకలు పండగ వాతావరణంలో జరిగాయి. హిందీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో చిగురుమామిడి, గన్నేరువరం మరియు తిమ్మాపూర్ మండలాల స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారిగా చేపట్టబడటం విశేషం. ఈ విశిష్ట వేడుకలకు జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు శ్రీ ఆంజనేయులు గారు మరియు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి అంజనేయులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. హిందీ భాష కేవలం ఒక సబ్జెక్టు మాత్రమే కాదని, అది జాతీయ సమైక్యతకు చిహ్నమని, విద్యార్థులు చిన్నతనం నుండే హిందీపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలను సులభంగా అందిపుచ్చుకోవచ్చని వారు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా వాచిక (ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీ) మరియు రోల్ ప్లే వంటి పోటీలు విద్యార్థుల్లో వేదిక భయాన్ని (స్టేజ్ ఫియర్) పోగొట్టి ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని వారు కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన టీఎల్‌ఎం (బోధనా సామగ్రి) ఎగ్జిబిషన్ అధికారులను విశేషంగా ఆకట్టుకుంది. తక్కువ ఖర్చుతో కూడిన ఆకర్షణీయమైన బోధనా పరికరాల ద్వారా విద్యార్థులకు క్లిష్టమైన వ్యాకరణ అంశాలను సులభంగా అర్థమయ్యేలా చెప్పవచ్చని, ఈ వినూత్న శైలి ఇతర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శమని అధికారులు ప్రశంసించారు. రాష్ట్రం లోనే తొలిసారిగా ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హిందీ టీచర్స్ ఫోరం ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. హిందీ టీచర్స్ ఫోరం తెలంగాణ కన్వీనర్ షరీఫ్ అహ్మద్‌మాట్లాడుతూ, హిందీ భాషా పరిరక్షణ మరియు ప్రచారమే తమ ఫోరం లక్ష్యమని, జిల్లా విద్యార్థులను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ధ్యేయమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది



విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. అనంతరం విజేతలకు సెక్టోరియల్ అధికారులు ఆంజనేయులు గారి చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫోరం ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ఆంజనేయులు, శ్రీనివాస్, చిగురుమామిడి మండల విద్యాధికారి వి. పావని, చిగురుమామిడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ ఇర్షాద్ హిందీ టీచర్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ షరీఫ్ అహ్మద్, రాష్ట్ర కోకన్వీనర్ బి. విష్ణు కుమార్, జిల్లా కన్వీనర్ టి. హరి ప్రసాద్, జిల్లా కో కన్వీనర్ వి. చంద్రశేఖర్ మరియు హిందీ మూడు మండలాల హిందీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఆర్జీ-3 జీఎం కు పలువురు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ ను అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, కాంట్రాక్టర్లు శాలువాతో సన్మానించి బొకేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబరుద్దీన్, ఐఎఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకన్న, కాంట్రాక్టర్ కాపర్తి అఖిలాష్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, ఎస్ అండ్ పిసి జమేదార్ కందుల సదయ్య, సిబ్బంది ఈసంపల్లి రమేష్, నూనె కొమురయ్య, సూదుల ఐలయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలి..బుస్స వేణు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిరిసిల్ల పరిరక్షణ సమితి అధ్యక్షుడు బుస్స వేణు ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు.సిరిసిల్ల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థలాలు ఉన్న లబ్ధిదారులకు ప్రస్తుత ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వడం అభినందనీయమని అయినప్పటికీ ఇండ్లు లేని నిరుపేదలు చాలా మంది ఉన్నారని వారందరికీ ఇంటి స్థలాన్ని కేటాయించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉన్న ఇండ్లను కూల్చి ప్రభుత్వం ఇచ్చిన ఐదు లక్షలతో పాటు మరో 20 లక్షలతో ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మిగిలిపోయాయని వాటన్నిటిని సత్వరమే ప్రభుత్వం చొరవ చూపి ఈ ఎన్నికల ముందే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల మరో ఉద్యమానికి తెరలేపుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిరిసిల్ల పరిరక్షణ సమితి నేతలు కుసుమ విష్ణు ప్రసాద్,సోమిశెట్టి దశరథం,సామల రాములు,మోర తిరుపతి,మ్యాన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థినికి అభినందన

**సూర్య, కరీంనగర్ టౌన్**




గత నెల 16 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోనీ జున్ జును లోని పిలాని లో జరిగిన 49 వ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో మన తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ పట్టణం లోని స్థానిక వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎం మానస ను వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ అభినందించారు. కళాశాల చైర్మన్ జి కృష్ణ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు విద్య తో పాటుగా పలు రకాల క్రీడల్లో శిక్షణ అందించి, వారిని యూనివర్సిటీ, జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో వాలీబాల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని ఎం మానస ను ప్రిన్సిపాల్ ఏ మునిందర్ గౌడ్, పీజీ ఇంచార్జి పి రమేష్ , పీడీ ఏ శ్రీనివాస్ మరియు అధ్యాపకులు అభినందించారు.

## గుర్తుతెలియని మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగింత

**సూర్య, తంగళ్లపల్లి**



పాపయ్య పల్లె గ్రామ శివారు పొలాలలో గుర్తు తెలియని మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందగా, తంగళ్ళపల్లి పోలీసులు సోషల్ మీడియాలో గుర్తు తెలియని మృతదేహం వివరాలు పోస్ట్ చేయగా,ఆ పోస్టును చూసిన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చి సిరిసిల్ల విలీన గ్రామమైన పెద్దూరు కు చెందిన సలేంద్రి మల్లయ్య తండ్రి రాజయ్య వయస్సు 65 సంవత్సరాలు కులం గొల్ల గత రెండు మూడు సంవత్సరాల నుండి మతి స్థిమితం లేక సిరిసిల్ల చుట్టుపక్కల తిరుగుతున్నాడని, అప్పుడప్పుడు ఇంటికి వస్తూ పోయేవాడని,05 01 2026 నాటి నుంచి కనబడుట లేదని, మృతుని గుర్తుపట్టి స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా పంచ నామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

## లంబాడిపల్లెలో కోతులను పట్టిస్తున్న సర్పంచ్ సంపత్ రెడ్డి.

### - సర్పంచ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్న ప్రజలు.

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో గత పది సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడద నుండి ప్రజలను రక్షించడానికి గ్రామంలో సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నుండి కోతులను పట్టడం ప్రారంభించారు.ఎన్నికలకు ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్న కోతులను పట్టిస్తున్నట్లు చెప్పారు. పట్టుకున్న కోతులను అడవుల్లో వదిలిపెడతామని చెప్పారు.భవిష్యత్తులో కోతుల బెడద లేకుండా ఇలాగే కోతులను పట్టడం జరుగుతుందని, కోతులను పట్టడానికి సహకరిస్తున్న గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com



# ట్రాఫిక్ నిబంధనలపై కృష్ణవేణి విద్యార్థులకు అవగాహన

**సూర్య-గోదావరిఖని:**
పట్టణంలోని కృష్ణవేణి విద్యా సంస్థలకు చెందిన స్థానిక మార్కండేయ కాలనీలోని కేటీఎస్ పాఠశాలలో బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు రామగుండం ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. 'అరైవ్-అలైవ్ అనే వినూత్న కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన వారి




కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని, తెలంగాణ ప్రతి ఏటా 8వేల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తుండడం బాధాకరమని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను దాదాపు అరికట్టవచ్చునని వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రమాదాలు జరిగిన ప్రాణాలను కాపాడుకోవచ్చునని చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు.

## డా. కవ్వంపల్లి ని సత్కరించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య తిమ్మాపూర్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం చైర్పర్సన్‌గా నియామకమైన మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిమ్మాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావుతోపాటు మెదక్ జిల్లాకు చెందిన యువ నాయకుడు రఘువర్ధన్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎస్సీ విభాగం చైర్ పర్సన్ గా నియమించడం ద్వారా ఏఐసీసీ డాక్టర్ కవ్వంపల్లికి సముచిత గౌరవం కల్పించిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## సిద్ధం మధు బర్త్ డే వేడుక.

**- విద్యార్థులకు నోట్ బుక్ ల అందజేత.**

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన సిద్ధం మధు బర్త్ డే సందర్భంగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సిద్ధం మధును శాలువాలతో సన్మానం చేశారు. ఇల్లంతకుంట ప్రాథమిక పాఠశాలలో సిద్ధం మధు తన బర్త్ డే సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు.

## అనారోగ్యం ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

**సూర్య తంగళ్లపల్లి 05**

బస్వాపూర్ గ్రామానికి చెందిన మృతుడు సుధగోని పరశురాములు తండ్రి మల్లయ్య ,వయసు 48 సంవత్సరాలు, కులం గౌడ్, అను అతడు గీత కార్మికునిగా పనిచేస్తూ జీవిస్తున్నాడు. మృతునికి ఒక కూతురు ఒక కొడుకు సంతానం కలరు. మృతుడు గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు గత నాలుగు రోజులు క్రితం మృతునికి జ్వరం రావడంతో రక్త పరీక్ష చేపించుకోగా రక్త కణాలు తగ్గినట్లుగా రిపోర్టు వచ్చిందని అట్టి విషయంలో మృతుడు మానసికంగా కృంగిపోయి, ఉదయం 04:00 గంటలకు బాత్రూం లోకి వెళ్లి, చున్నీ తొ ఉరి వేసుకుని చనిపోయినాడు అని మృతుని యొక్క భార్య అయిన సుధగోని మంగవ్వ పోలీస్ స్టేషన్లకు వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గ్రామ పంచాయితీ సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్య సెంటినరీ కాలనీ**

గ్రామ పంచాయితీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెంచికల్ పేట సర్పంచ్ పల్లె మాధవినారాయణ అన్నారు. పెంచికల్ పేట గ్రామపంచాయతీలో సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అధ్యక్షతన సాధారణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని పారిశుధ్య సమస్యలు, తాగునీటి సరఫరా సమస్యలు, వీధి దీపాల సమస్యలపై చర్చించారు. గ్రామ సభలో ప్రధానంగా గ్రామ పంచాయతీ సిబ్బంది కొరత ఉన్నందున నూతన గ్రామ పంచాయతీ సిబ్బందిని నియమించుకోవాలని సర్పంచ్ అధ్యక్షతన గ్రామస్తులందరూ తీర్మానం చేయడం జరిగింది. కావున పెంచికల్ పేట గ్రామ ప్రజలు కానీ లేదా ఇతర గ్రామాల నుంచి కానీ పారిశుధ్య కార్మికులుగా పని చేయుటకు దరఖాస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని సర్పంచ్ పల్లె మాధవి తెలిపారు.

## అయ్యప్ప స్వామి సేవా సమితి అన్నదానం.

**సూర్య రామడుగు**

కరీంనగర్ పట్టణం రేకుర్తి 20వ డివిజన్ ఓం శ్రీ మాతె నమః సుబ్రహ్మణ్య స్వామి గుట్ట పై స్వయంభుకి వెలిసిన సుబ్రహ్మణ్య స్వామికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం గుట్ట కింద అయ్యప్ప స్వామి సేవ సమితి భక్తులు అన్నదాన భిక్ష వితరణ చేశారు అయ్యప్ప స్వాములు పార్టీలకు అతీతంగా హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ రేకుర్తి డివిజన్లోని ప్రజలకు భక్తులకు గొప్ప అదృష్టమని ఇక్కడ లక్ష్మ స్వయంభు లక్ష్మ నరసింహస్వామి మరియు స్వయంభు వెలిసిన సుబ్రహ్మణ్యస్వామి గుట్ట అలాగే సొంబు వెలిసిన లక్ష్మనరసింహస్వామి గుట్ట కింద రంగనాథ స్వామి హనుమాన్ శివలింగం ఆలయాలు ఉండటం ప్రజల అదృష్టమని స్వయంభుగా వెలసిన దేవుళ్ళు రేకుర్తి ప్రజలను చల్లగా చూసుకున్నారని ఇక ముందు కూడా చూసుకుంటారని భావిస్తూ రాబోయే రోజుల్లో సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని దాతలతో డివిజన్ కాలనీ వాసులతో అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏదుల రాజశేఖర్ రాచకొండ నరేష్, గోదరి నరేష్, అయ్యప్ప స్వామి భక్తులు అస్తపురం తిరుపతి, అస్తపురం రమేష్, దుర్గం ప్రభాకర్ గంగిపల్లి నరేష్, శ్రీకాంత్, అస్తపురం శంకర్, అస్తపురం రాము, జానపట్ల మధుకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ల

## నాడు తాతయ్య..... నేడు మనమరాలు...

**- తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ గా 35 ఏళ్లు కట్ల శంకర్ రెడ్డి పాలన..**

**- నేడు గోలిరామయ్యపల్లి సర్పంచ్ గా నునుగొండ అంజలి..**

**- నాడు తిరుమలాపూర్ కు శంకర్ రెడ్డి (తాతయ్య).. నేడు**

**- గోలిరామయ్యపల్లికి నునుగొండ అంజలి(మనుమరాలు)....**

**సూర్య రామడుగు**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఆ ఊర్లో వరుసగా 25 ఏళ్లు అటు తర్వాత మరో ఏడేళ్లు సర్పంచ్ గా పరిపాలన కొనసాగించారు. 35 ఏళ్లుగా పరిపాలన సర్పంచిగా కొనసాగించిన ప్రజా ప్రతినిధిమనుమరాలే నేడు సర్పంచి సర్పంచ్ గా గెలిచి తాత పేరు నిలబెట్టింది. మరి వివరాలలోకి వెళితే రామడుగు మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కట్ల శంకర్ రెడ్డి అనే వ్యక్తి 1971 నుండి 1995 వరుసగా 25 ఏళ్లు సర్పంచిగా గెలుపొంది ఏకచత్రాధిపతిగా పరిపాలన కొనసాగించి గ్రామానికి విశేష సేవలు అందించారు.. అటు తర్వాత2001 నుండి 2006 కాలంలో సర్పంచ్ గా మళ్లీ గెలుపొందారు. గ్రామానికి 31 ఏళ్లు సర్పంచ్ గా ఎన్నికై విశేష సేవలు అందించారు. ఇది ఇలా ఉంటే ఇదే మండలంలోని గోలి రామయ్య పల్లి గ్రామానికి చెందిన నునుగొండ అంజలి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో274 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ గ్రామంలో మొత్తం ఏడుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ274 మెజార్టీతో గెలుపొందారు.31 ఏళ్లు గ్రామ సర్పంచిగా కట్ల శంకర్ రెడ్డిసర్పంచ్ గా పరిపాలన అందించారు.. నేడు ఇదే ప్రజాప్రతినిధి కట్ల శంకర్ రెడ్డి (కూతురు కుమార్తె) మనుమరాలు నునుగొండ అంజలి గోలి రామయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా 274 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తాతయ్య పేరును రామడుగు మండలంలో నిలబెట్టింది... నాడు 31 ఏళ్లు తాతయ్య నేడు సర్పంచిగా మనుమరాలు గెలుపొంది రామడుగు మండలంలో తాతయ్య మనమరాలు పరిపాలన హాట్ టాపిక్ గా మారింది.

## 190 జిఓను తక్షణమే అమలు పరచాలి

**- పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మ్యాదారం హరికృష్ణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



190 జిఓను తక్షణమే అమలు చేయాలని పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మ్యాదారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి హరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీఓ కారణంగా అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయి స్వంత గ్రామాలను,జిల్లాలను వదిలి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారని,ఆర్థిక భారం, మానసిక ఒత్తిడి,పిల్లల భాధ్యతలు,వృద్ధ తల్లిదండ్రుల రక్షణ వంటి అనేక సమస్యలతో సతమవుతూ పనిచేస్తున్నారు.నేటితో 317 జీఓ అమలుచేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతుందని,4 ఏళ్లుగా విజ్ఞప్తులు,నిరసనలు, వినతులు,ధర్నాలు ఎన్ని చేసిన ఉపశమన చర్యలు ఆశించినంత మేరలో రావడం లేదని అన్నారు.దీని కోసం ఏర్పాటు చేసిన కాబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసు మేరకు వెలువడిన 190 జీఓ ప్రకారశీ అర్హత ఉన్న వాళ్ళు దరఖాస్తు చేసుకొని 4నెలలు పూర్తయిందని,వెంటనే 190 జీఓ ను అమలు పరచి ఉద్యోగ ఉపాధ్యాయులకి తాత్కాలిక డెప్యూటేషన్ లు కలిపించాలని కోరారు.అవసరం అయితే సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి అందరికి న్యాయం చేయాలన్నా రు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సత్య నారాయణ,శిరోమణి,సరోజ,ఎస్.రమేష్, వెంకటరమణ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్ఫూర్తి అలవర్చుకోవాలి

**- శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాథ రామానుజ జీయర్ స్వామి**

**సూర్య సెంటినరీ కాలనీ**




విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్ఫూర్తి అలవర్చుకోవాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల లోని ప్రగతి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవానాథ రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరై పలు అంశాలపై వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్ఫూర్తి, సమాజంలో జరుగుతున్నటువంటి మంచి భావాలను నేర్చుకొని భారతదేశానికి ఉన్నతమైన పౌరులుగా, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వివరించారు. చిత్తశుద్ధి, ఓర్పు, పట్టుదల ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజ్ఞా వికాస్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, ఇంచార్జ్ గోవర్ధన్ రావు , వివిధ పాఠశాల కరస్పాండెంట్ లు ఓడెల యాదవ్, రాజయ్య, లక్ష్మనారాయణ, కళాధర్ రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## Cyber Jaagrookta Diwas సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన

**సూర్య కరీంనగర్ క్రైమ్**

Fraud Ka Full Stop రాష్ట్రవ్యాప్త ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా Cyber Jaagrookta Diwas సందర్భంగా కరీంనగర్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ మహిళల డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, మహిళలుపిల్లల భద్రతకు సంబంధించిన సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిస్‌ప్లే స్క్రీన్ ద్వారా అవగాహన వీడియోలను ప్రదర్శించారు.
సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 హెల్ప్‌లైన్ లేదా ఎుఋ.ఎుఎవతీఛితీఱఎవ.స్రీశ.ఱఅ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం డీఎస్పీ కోత్వాల్ రమేష్, సబ్ ఇన్‌స్పెక్టర్లు అనిల్, జ్యోష్న, కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. 200కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



# అలరించిన ఆల్ఫోర్స్ సంక్రాంతి ఉత్సవాలు



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ జరుపుకునే పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా అన్ని ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి సమయంలో గ్రామాల్లో ఉండే నారుమడి, పల్లెలో ఉండే పాకలు, ఇంటి ముందు వేసిన సంక్రాంతి ముగ్గులు, భోగి మంటలు ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణమంతా గ్రామీణ వాతావరణం నెలకొనేలా పిల్లలకు అచ్చమైన సంక్రాంతి వాతావరణం కనబడే విధంగా రూపొందించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ సాంప్రదాయ పండుగల్లో సంక్రాంతి ఒక అత్యంత పవిత్రమైన, ఆనందభరితమైన పండుగ అని అన్నారు. పంటలు చేతికి వచ్చిన సంతోషాన్ని పంచుకునే ఈ పండుగ రైతుల శ్రమకు గౌరవం తెలిపే మహత్తర సందర్భం అని, ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తు చేసే పండుగగా సంక్రాంతి నిలుస్తుందని అన్నారు. ఈ పండుగ మనకు కష్టపడే తత్వం, సహనం, ఐక్యత వంటి విలువలను నేర్పడమే కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి ఉండడం, ప్రేమ, ఆప్యాయత తెలిపేలా చేస్తాయన్నారు. మన సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవడమే కాకుండా, వాటిని రాబోయే తరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. తదనంతరం విద్యార్థులతో కలిసి వరి నాటు వేశారు. కిండన్ గార్డెన్ పిల్లలకి భోగి పళ్ళు పోశారు. తదనంతరం భోగి మంట వేసి సంబరాలను ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రజకుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

**- దేవాలయాన్ని కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి - వైనాల రాజు, పెండ్యాల మహేష్**



**సూర్య, సెంటినరీ కాలనీ**

రజకుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని కమాన్పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. రామగిరి మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రజకులకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రామగిరి పోలీస్ స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేసిన అనంతరం వారు మాట్లాడారు. గతంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో ఆదేశాలతో అప్పటి ప్రభుత్వం సర్వేనెంబర్ 177 లో 8 గంటల స్థలాన్ని కేటాయించి ప్రభుత్వ నిధులతో దోబీ ఘాట్ నిర్మించి రజకులకు అప్పజెప్పడం జరిగిందని, అప్పటినుండి అక్కడ సాంప్రదాయ బద్ధంగా రజకులు కులవృత్తి చేసుకుంటూ వారి కులదైవమైనటువంటి మడేలేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించుకొని, పూజలు నిర్వహిస్తూ ప్రతి ఏటా ఉత్సవాలు చేసుకుంటున్నటువంటి నేపథ్యంలో 2021 సంవత్సరంలో కొంతమంది దుండగులు అట్టి నిర్మాణాన్ని కూల్చివేస్తే అప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని, మళ్లీ నిన్న అదే స్థలంలో ఉన్నటువంటి ఆలయాన్ని కూల్చి కొంతమంది దురాక్రమార్కులు అట్టి స్థలాన్ని కబ్జా చేయాలని ఆలోచనతో చేసిన దుశ్చర్యను ఖండించారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, రామగిరి మండల రజక సంఘం అధ్యక్షుడు దర్మల రాజయ్య, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, రజక విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, రజక సంఘం విధ్యార్థి విభాగం మండల ప్రధాన కార్యదర్శి పున్నం మణి తేజ, సెంటినరీ కాలనీ అధ్యక్షుడు పున్నం సమ్మయ్య, రజక సంఘం జిల్లా నాయకులు రాయమల్లు, బండి మొండయ్య, జంగపెల్లి రవి, చెలికట్ల మల్లేష్, కోడూరుపాక భీమయ్య, ఉల్లేగుల రాజయ్య, దురిశెట్టి రవి, కొల్లూరి రాములు, ఐలయ్య కొత్తపల్లి సంపత్, మిన్నాపురం ఓదెలు, పెనుగొండ రాజ్ కుమార్, ముస్కీ రాజబాబు, అలువల రాజు,రజక మహిళా నాయకురాలు బండి స్వరూప, పున్నం పద్మా, కొత్తపల్లి స్వరూప ఉల్లగుక కొమురమ్మ దురిశెట్టి శోభా, మిన్నాపురం రాధ, చెలికట్ల రూప తదితరులు పాల్గొన్నారు.

# గుండె సంబంధిత లక్షణాలకు నిపుణుల సలహా తీసుకోవాలి

**- కార్డియాలజిస్ట్ డాక్టర్ నితిన్ అన్నారపు - మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గుండె వైద్య శిబిరం**



**సూర్య, మెట్‌పల్లి**

గుండె సంబంధిత లక్షణాలు కనిపించే వారు సరైన సమయంలో నిపుణుల సలహా తీసుకోవడం ఎంతో కీలకం అని సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నితిన్ అన్నారపు అన్నారు. ప్రజల్లో పెరుగుతున్న గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ స్థానికంగా నాణ్యమైన కార్డియాలజీ సేవలు అందించేందుకు హైదరాబాద్ హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో గుండె వ్యాధులపై ప్రత్యేక వైద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నితిన్ అన్నారపు పాల్గొని గుండె సమస్యలతో బాధపడుతున్న రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు, మార్గదర్శకత్వాన్ని అందించారు.పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నిపుణుల సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె జబ్బులు ఉన్నవారు గుండె సంబంధిత లక్షణాలు కనిపించే వారు సరైన సమయంలో నిపుణుల సలహా తీసుకోవడం ఎంతో కీలకం అన్నారు. నడిచేటప్పుడు ఆయాసం రావడం, ఛాతిలో భారంగా అనిపించడం, దవడ లేదా చేతులకు నొప్పి వ్యాపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని ముఖ్యంగా బీపీ,షుగర్, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు క్రమం తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా అనేక మంది రోగులు ప్రయోజనం పొందారని, భవిష్యత్తులో కూడా ఇటువంటి వైద్య సేవలను కొనసాగిస్తామని మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు తెలిపారు.

# డా. కవ్వంపల్లి సత్యనారాయణకు టిపిసిసి ఎస్సీ సెల్ బాధ్యతలు

**- శంకరపట్నంలో సంబరాలు**

**సూర్య, శంకరపట్నం**

మానకొండూరు ఎమ్మెల్యే, డా. కవ్వంపల్లి సత్యనారాయణను టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా బుధవారం శంకరపట్నంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. డా. సత్యనారాయణ నియామకం ఎస్సీ వర్గాలకు బలాన్నిస్తుందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బస్వయ్య, హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు ఆలయ కమిటి చైర్మన్ కోరెం రాజిరెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ఆత్మీయ భరోసా...

**- ప్రమాద బీమా, చల్మెడ హెల్త్ కార్డుల పంపిణీ చేసిన..**
**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు కేటీఆర్ ఆత్మీయ భరోసా.. చల్మెడ ఆరోగ్య ప్రమాద బీమా కార్డులను బుధవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటోడ్రైవర్లకు ఉపాధి లేకుండా చేసిందని, ఆటో డ్రైవర్ల సంక్షమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని అన్నారు. ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారని, ఆటో డ్రైవర్లకు అండగా ఉండాలని లక్ష్యంతో కేటీఆర్ ప్రమాద బీమా, ఆరోగ్య కార్డులను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట స్వామి గౌడ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇబాదుల్ల ఖాన్ నాయకులు వెంకట్ యాదవ్ కమలాకర్ రెడ్డి ఎగదండి స్వామి,రాజు పలువురు సర్పంచులు నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యానికి ప్రాధాన్యం

**సూర్య, ఎండపల్లి**



మండలంలో ఉండేడ గ్రామంలో పారిశుధ్యానికి ప్రాధాన్యం కల్పిస్తామని గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి తెలిపారు, గ్రామంలో డ్రైనేజీ, వ్యవస్థలో రహదారుల పరిశుభ్రత పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ పనులను గురువారం రోజున సర్పంచ్ పర్యవేక్షించారు మురుగు కాల్వల పూడికతీత, పనులు మొదలుపెట్టినట్లు గ్రామాన్ని పరిశుభ్రమైన క్రమంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

# సారంగాపూర్‌లో చీరల పంపిణీ

**సూర్య, సారంగాపూర్**



మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ చీరలను బుధవారం సారంగాపూర్ సర్పంచ్ చీకూట అరుణ శేఖర్ యాదవ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షమం కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్ ప్రయాణం సైతం కల్పించినట్లు వివరించారు. మహిళల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా పాటుపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఉప సర్పంచ్ ఆసల లచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోన రామచంద్ర రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెకూట శేఖర్ యాదవ్, నాయకులు కొక్కు గంగారం, చెకూట మోహన్ యాదవ్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచులకు ఘన సన్మానం

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల గోవింద రాజుల ఆలయ ఆవరణలో చందుర్తి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ బుధవారం రోజున శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుందని గత ప్రభుత్వ నియంత పాలనలో గ్రామాల అభివృద్ధి కొంటుపడిందని నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాలకవర్గాలు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపం టి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.